# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 136 గురువారం 13 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# అసైన్డ్, లంక భూముల హక్కుల కల్పనకు ఆమోద ముద్ర

### ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

### అర్చకులకు తీపి కబురు

**అమరావతి**

రాష్ట్రంలో అసైన్‌మెంట్ ల్యాండ్స్, నిరుపేదలకు ఇచ్చిన భూముల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హర్షణీయమైన నిర్ణయం తీసుకుంది. మొత్తం అసైన్‌మెంట్ ల్యాండ్స్, లంక భూములకు సంబంధించి పూర్తి హక్కులు లబ్ధిదారులకే కేటాయించాలని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం సీఎం జగన్ అధ్యక్షతన ఇవాళ జరిగిన కీలక భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మూడున్నర గంటలపాటు సాగిన కేబినెట్ భేటీలో 55 అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

అసైన్డ్‌ల్యాండ్ ఉన్న రైతులకు అనుకూలంగా కేబినెట్ సానుకూల నిర్ణయం తీసుకుంది. అసైన్డ్ ల్యాండ్ పొందిన లబ్ధిదారులు భూమి పొందిన 20 ఏళ్ల తర్వాత పూర్తి హక్కులు అనుభవించేలా కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇతర రైతుల మాదిరిగానే వారికి క్రయ-విక్రయాలపై పూర్తి హక్కులు దక్కుతాయి.

మొత్తం 63,191,84 ఎకరాల అసైన్‌మెంట్ ల్యాండ్స్, లంక భూముల విషయంలో 66,111 మందికి పూర్తి హక్కులు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

ఒరిజినల్ అసైనీలకు మాత్రమే ఇది వర్తించనుంది.



02



### అమ్మాయిల అదృశ్యంపై వైసీపీ నేతలు ఎందుకు స్పందించడం లేదు

**ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తం వాలంటీర్ల వద్ద ఉంది**

**మరోసారి వలంటీర్ వ్యవస్థపై పవన్ షాకింగ్ కామెంట్స్**

**అమరావతి జూలై 12**

తనకు ముఖ్యమంత్రి జగన్ అంటే కోపం లేదని, ప్రభుత్వ విధానాల పైనే ద్వేషమన్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్ . 'ప్రజల వ్యక్తిగత సమాచారం మొత్తం వాలంటీర్ల వద్ద ఉంది. అమ్మాయిల అదృశ్యంపై వైసీపీ నేతలు ఎందుకు స్పందించడం లేదు. విషయాన్ని పక్కదోవ పట్టించవద్దు. వాలంటీర్లు వ్యవస్థ చిన్న తొండగా మొదలై ఊసరవెల్లిగా మారిపోయింది. ప్రజలను నియంత్రించి, భయపెట్టే స్థాయికి వెళ్లిపోయింది. ఏ మనిషికైనా డబ్బు కంటే ఎదుట వ్యక్తిని లొంగదీసుకోవడంలో ఆనందం ఉంటుంది. జగన్ దీనిమీదే

02

## విరాళాల సేకరణలో కమలం టాప్

**న్యూఢిల్లీ, జూలై 12 :**





శంలోని వివిధ రాజకీయ పార్టీలకు వచ్చే విరాళాలకు సంబంధించిన వివరాల జాబితాను ఏడీఆర్ విడుదల చేసింది. రాజకీయ పార్టీలకు వచ్చే విరాళాల్లో ఎక్కువ శాతం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే వస్తున్నట్లు వెల్లడించింది. 2016-17 నుంచి 2021-22 మధ్య కాలంలో ఏడు జాతీయ పార్టీలు, ఇరవై నాలుగు ప్రాంతీయ పార్టీలకు 16,437 కోట్ల రూపాయలు విరాళాలు వచ్చినట్లు తన నివేదికలో పేర్కొంది. అందులో రూ. 9,188 కోట్లు కేవలం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే వచ్చినట్లు తెలిపింది. ఇతర జాతీయ పార్టీల కంటే బీజేపీకే ఎక్కువ విరాళాలు లభించినట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదించింది. బీజేపీకి రూ. 10,122 కోట్లు,

02

## 2 వేల కిలోమీటర్ల పాదయాత్ర మైలు రాయి

**నెల్లూరు, జూలై 12:**

తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తయింది. నెల్లూరు జిల్లాలో శిలా ఫలకాన్ని నారాలోకేష్ ఆవిష్కరించారు. జనవరిలో ప్రారంభమైన పాదయాత్ర నిరాటకంగా సాగుతోంది. పండుగ రోజులు.. ఓ కుటుంబ కార్యక్రమం మరో సారి ఎన్నికల నిబంధనల పేరుతో అడ్డుకున్న సందర్భం తప్ప? లోకేష్ తనకు అనారోగ్యమని.. లేకపోతే మరో వ్యక్తిగత కారణంతో కానీ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదు. కాళ్లకు బొబ్బలెక్కినా నిరంతరాయంగా నడుస్తూనే ఉన్నారు.అసలు ఒక్క రోజు






02

## రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనాపోత్తు

**విజయవాడ, జూలై 12:**



టీడీపీ , జనసేనతో కలిసి పోటీ చేస్తుందని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు స్పందించారు. "ఎవరెవరో మాట్లాడిన వాటిపై స్పందించి చులకన కాదల్చుకోలేదు. దగాపడ్డ ఏపీ రాష్ట్ర ప్రయోజనాలే ఇప్పుడు నాకు ముఖ్యం. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే నా లక్ష్యం. పెద్ద బాధ్యత నాపై ఉన్నప్పుడు పెద్ద ఆలోచనలూ అవసరం. పోరాడితే కేంద్రం దిగొస్తుందనడానికి జల్లికట్టు ఘటనే ఉదాహరణ. ఓట్ల అవకతవకలపై ఢిల్లీని కూడా వదిలిపెట్టబోం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తుల గురించి అందరూ మాట్లాడుతున్నారని.. తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడు కునే విధంగా ఉంటుందని ప్రకటించారు. అన్ని ఆలోచించి రాష్ట్రానికి మంచి జరిగే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేసారు.

02

# పోలవరం నిర్మాణం రాష్ట్రానికే బాధ్యత

**ఏలూరు, జూలై 12:**

జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణ విషయంలో ఎవరి బాధ్యతలు ఏంటన్న దానిపై కేంద్ర జల్ శక్తి శాఖ స్పందించింది. ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత పూర్తిగా కేంద్ర జల సంఘానిది అని వెల్లడించింది. అలాగే ఆ డిజైన్లకు అనుగుణంగా పక్కాగా నిర్మాణలు చేపట్టాల్సిన బాధ్యత ఏపీ సర్కారుది అని స్పష్టం చేసింది. ఒకవేళ ఏమైనా సందేహాలు, భిన్నాభిప్రాయలు ఉంటే ముందే వాటిని పరిష్కరించుకోవాలని... ఆ తర్వాత నిర్మాణ పనులు చేపట్టాలని పేర్కొంది. పోలవరంలో గైడ్ బండ్ ధ్వంసం అయిన విషయం అందిరీక తెలిసిందే. అయితే దానికి బాధ్యులు ఎవరనేది తేల్చే పని ఇంకా పూర్తి కాలేదు. నిజనిర్ధారణ కమిటీ ఇప్పటికే నివేదిక సమర్పించలేదు. ఈ విషయంలో కాంట్రాక్టు సంస్థలు, జనవరుల శాఖ ఒకరినొకరు నిందించుకుంటున్నాయి.



ఈక్రమంలోనే సోమవారం ఢిల్లీలో కేంద్ర శృజల్ శక్తి శాఖ ఓ సమావేశం నిర్వహించి స్పష్టత ఇచ్చింది. పోలవరంలో కొత్త డయాఫ్రం వాల్ పూర్తి స్థాయిలో మళ్లీ నిర్మించాలా లేక పాక్షికంగా నిర్మించి పాత డయాఫ్రం వాల్ కు దాన్ని జత చేయాలా అన్న అంశంపై వచ్చిన ప్రతిపాదనలు చర్చించి నిర్ణయం తీసుకోవాలని సమావేశం నిర్వహించారు. కేంద్ర జల్ శక్తి శాఖ ప్రత్యేక కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ కె.వోహ్రా, కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి ప్రధాన సలహాదారు వెదిరె శ్రీరాం

02



## విందుకు రండి

**న్యూఢిల్లీ, జూలై 12 :**

ప్రతిపక్ష పార్టీలకు సోనియా గాంధీ విందుకు ఆహ్వానించారు. ప్రతిపక్ష పార్టీల సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీతో సహా 24 పార్టీలను ఆహ్వానించారు సోనియా. ఈ సమావేశానికి హాజరుకావాలని కాంగ్రెస్ కూడా ఆప్‌కి పిలుపునిచ్చింది. జులై 18న బెంగళూరులో మీటింగ్ ఉంటుందని.. దానికి ఒకరోజు ముందు విందు ఏర్పాటు చేశారు. 2024 లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీపై కలిసి పోటీ

02

# రేమట గ్రామ రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే

# చలో అమరావతికి పిలుపునిస్తాం

**ఆర్వీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్.**

**కర్నూలు ( ప్రజా తపన ) జులై 12**

మండలంలోని రేమట గ్రామానికి తక్షణమేరోడ్డు నిర్మాణం చేపట్టాలని కర్నూలు నగరంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ కార్యాలయంలో ఎస్.ఈ నాగరాజును రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్,ఆర్వీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ లు కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రోడ్డు పూర్తిగా పాడైపోయి మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోయిన అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించు కోవడంలేదని ఆయన అన్నారు గ్రామానికి అంబులెన్స్ సైతం రావడంలేదని రోడ్డు ప్రయాణంలో ప్రమాదాలు జరిగి గ్రామ ప్రజలు మరణించిన ప్రజా ప్రతినిధులు అధికారులు చూసి చూడనట్లు ఎందుకు వివరిస్తున్నారని ఈ విషయమై అనేకసార్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ లను కలిసి విన్నవించిన నిధులు రాలేదన్న కారణంతో రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదని చెబుతున్నారని రోడ్డు పూర్తిగా పాడైపోయి మూడున్నర సంవత్సరాలు గడిచిన ఇంకా నిధుల సాకుగా చూపిస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం దారుణమని ఆయన అన్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే గ్రామస్తుల మంతా కలిసి చలో అమరావతికి పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనాపోత్తు

(మొదటిపేజీ తరువాయి)

మినీ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన సూపర్ 6 హామీలు అన్ని వర్గాలను ఆకట్టుకునే విధంగా చేశామని.. ఇండియా జనాభాలో యువత ఎక్కువ.. రానున్న రోజుల్లో మిగతా దేశాల కంటే ఇండియా యువ భారత్ గా ఉంటుందన్నారు. చైనా అప్పట్లో తీసుకున్న విధానం వల్ల ఇప్పుడు సంపద ఉన్నా జనాభా పరంగా చైనా ఇబ్బంది పడుతోంది మనం కూడా జనాభా విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల్ని బాగా చదివిస్తే వారు ప్రపంచానికి ఆస్తి అవుతారన్నారు. అందుకోసమే మేం తల్లికి వందనం కార్యక్రమం తీసుకు వచ్చాం తల్లికి, పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. మినీ మేనిఫెస్టోలో పెట్టిన పూర్ టు రిచ్ విధానం వినూత్నమైందని.. ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యమే పీ4 విధానం అని వివరించారు. పేదలకు ఇప్పుడు రోజుకు రూ.150 మాత్రమే వస్తోందని.. ? సంపద సృష్టి ద్వారా పేదరికం పోగొట్టాల్సి ఉందన్నారు. పూర్ టు రిచ్ అర్థం చేసుకోవడం కొంచెం కష్టం కానీ.. కష్టమైన ఆచరణలో అద్భుత ఫలితం ఇస్తుంది ఇస్తుందన్నారు. మహిళలకు ఇప్పటివరకు 4 పథకాలే ప్రకటించాంమహిళలకు వీలైనన్ని ఎక్కువ పథకాల కోసం ఆలోచిస్తున్నామన్నారు. మహిళల భాగస్వామ్యంతో కుటుంబం .. సమాజం బాగుపడేలా చూస్తామన్నారు. కట్టెల పొయ్యిపై మా అమ్మ పడిన కష్టాలు ఎన్నో చూశా .. మా అమ్మ కష్టాలు చూసే ఆనాడు దీపం పథకాన్ని తీసుకొచ్చామన్నారు. పెరిగిన ధరలతో మళ్లీ కట్టెల పొయ్యికి పరిమితమయ్యేలా ఉన్నారు అందుకే ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళా శక్తి అనేది ఎప్పుడూ నిర్లక్ష్యానికి గురవుతూ వస్తోందని.. అమెరికాకు ఇప్పటివరకూ మహిళా అధ్యక్షురాలు కాలేదన్నారు. మినీ మేనిఫెస్టో మహాశక్తి పేరిట మహిళలకు ప్రాధాన్య మిచ్చామన్నారు. సంపద సృష్టించే అమరావతిని జగన్ చంపేశారు .. ఒకరి మూర్ఖత్వానికి-పిచ్చితనానికి రాష్ట్రం బలికావాలా? అని ప్రశ్నించారు. అమరా వతిని రాజధానిగా ప్రకటించక ముందు అక్కడ భూమి ధరెంత? రాజధానిగా కొనసాగి ఉంటే ఎంత ఉండేదో ఎవరైనా బేరీజు వేశారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. జీవనాడి పోలవరాన్ని ముంచేస్తే, ప్రజల్లో చైతన్యం ఏమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా- గోదావరితో రెండు రాష్ట్రాల్లో ప్రతి ఎకరాకు నీళ్లివ్వొచ్చు ? భూ కబ్జాలు, సెటిల్ మెంట్లతో వేల కోట్లు దోచేశారు. రైతులు కోలుకోలేని దుస్థితిలో ఉన్నారు.. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గితే ఏపీలో పెరుగుతున్నాయి. కౌలు రైతులు పూర్తిగా నాశనమయ్యారని ఆరోపించారు.

# హైదరాబాద్ - విజయవాడ రహదారి విస్తరణ వివాదం

## 2029 కోసం మాస్టర్ ప్లాన్

**విజయవాడ, జూలై 12 :**

హైదరాబాద్- విజయవాడ రహదారి (ఎన్‌హెచ్ 65)పై 181 కిలోమీటర్ల మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరించాల్సిన అవసరం లేదని జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ వెల్లడించింది. 40వ కిలో మీటరు నుంచి 221 కిలో మీటరు వరకు మొత్తం 181 కిలోమీటర్ల మార్గాన్ని 6 వరుసలుగా విస్తరించాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జీఎంఆర్ హెచ్వీపీఎల్ (జీఎంఆర్ హైదరాబాద్ - విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్) ఆర్బిట్రేషన్ వెళ్లిందని, దానిపై తుది నిర్ణయం వెలువడిన తర్వాతే తదుపరి కార్యాచరణ ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. విభజన చట్టం కింద పదేళ్లలోపు ఏపీ - తెలంగాణల మధ్య రోడ్లను మెరుగు పరిచేందుకు ఏమేం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ దాఖలైన ఆర్టీఐ పై ఈ మేరకు సమాధానం ఇచ్చింది.

ఈ ఆర్టీఐ ని సమాచార హక్కు కార్యకర్త ఇనగంటి రవి కుమార్ దాఖలు చేశారు. జాతీయ రహదారి - 65 (హైదరాబాద్ - విజయవాడ) దారిలోని 40 నుంచి 221 కిలో మీటరు వరకు 6 వరుసల నిర్మాణం చేపట్టాలని కన్సెషన్ అగ్రిమెంట్ లో ఉంది. ఒప్పందం ప్రకారం 2022 ఏప్రిల్ లో పనులు మొదలు పెట్టి 2024 ఏప్రిల్ నాటికల్లా పనులు పూర్తి చేయాలి. అయితే ఒప్పందం ప్రాకరం 4 వరుసల రహదారి అయితే రోజుకు 60 వేల ప్యాసింజర్ కార్ యూనిట్లు, 6 వరుసలు అయితే 90 వేల ప్యాసింజర్ కార్ యూనిట్లు రాకపోకలు సాగించేలా రహదారిని అభివృద్ధి చేయాలని ఉంది. అయితే ఈ దారిలో ప్రస్తుతం అంత ట్రాఫిక్ లేదని, 2029 నాటికి మొత్తం మార్గంలో ట్రాఫిక్ 60 వేల ప్యాసింజర్ కార్ యూనిట్లకు చేరుతుందని కే అండ్ కే ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ నివేదిక ఇచ్చింది. అందువల్ల ఈ మార్గంలో ప్రస్తుతం 6 వరుసల రహదారి అవసరం లేదని జాతీయ రహదారుల సంస్థ భావిస్తే ఒప్పంద సమయాన్ని మార్చువచ్చునచి ఒప్పందంలో ఉంది. ఈ కన్సెషన్ అగ్రిమెంట్ ప్రకారం.. ప్రస్తుతం ఈ మార్గాన్ని 6 వరుసలుగా విస్తరించాల్సిన అవసరం లేదని ఎన్‌హెచ్ఏఐ చెప్పుకొచ్చింది. అయితే దీనికి వ్యతిరేకంగా ఒప్పంద సంస్థ జీఎంఆర్ హైదరాబాద్ - విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆర్బిట్రేషన్ కు వెళ్లింది. ప్రస్తుతం ఈ 6 వరుసల విస్తరణ అంశంపై నిర్ణయం రావాల్సి ఉందని జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ తెలిపింది. ఈ అంశంపై ఆర్బిట్రేషన్ వెలువరించే తీర్పును బట్టి దీనిపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. ఎన్‌హెచ్-65 లో మొదటి 14 కిలో మీటర్ల వరకు 6/8 వరుసల రహదారి ఇప్పటికే ఉంది. 14 నుంచి 40వ కిలోమీటరు వరకు రూ. 543 కోట్లతో 6 వరుసల నిర్మాణం జరుగుతోంది. ఈ పనులు 2024 అక్టోబర్ నాటికి పూర్తి అవుతాయని ఎన్‌హెచ్ఏఐ వెల్లడించింది. ఎన్‌హెచ్-65లో 2015-18 మధ్యకాలంలో 46 బ్లాక్ స్పాట్లు గుర్తించారు అధికారులు. స్వల్ప కాల చర్యల కింద వీటి వద్ద కాలిబాట మార్కింగ్, సంకేత బోర్డులు, సోలార్ బ్లింకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ పేర్కొంది.

# అసైన్డ్, లంక భూముల హక్కుల కల్పనకు ఆమోద ముద్ర

(మొదటిపేజీ తరువాయి)

ఒరిజినల్ అసైనీలు కాలం చేస్తే.. వారి వారసులకు ఈ నిబంధన వర్తిస్తుంది. వైఎస్సార్ సున్నా వడ్డీ ?ఈ పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్రం నుంచి వచ్చిన క్లియరెన్స్‌తో.. అమరావతి సీఆర్డీఏలో 47 వేల ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేబినెట్. వర్సీటీలో శాశ్వత అధ్యాపకుల పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే.. ఎస్ఐపీబీ సమా ఆమోదం తెలిపిన ప్రాజెక్టులకూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రాష్ట్రంలో అర్చకులకు ఏపీ ప్రభుత్వం తీపి కబురు అందించే దిశగా అడుగులు వేస్తోంది. అర్చకులకు రిటైర్‌మెంట్ లేకుండా చట్టసవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక.. ప్రభుత్వ ఉద్యోగుల్లాగే దేవాదాయ శాఖ ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. టోఫెల్ పరీక్షలకు ప్రభుత్వ విద్యార్థులకు శిక్షణ కోసం ప్రముఖ విద్యాసంస్థ ఈటీఎస్‌తో చేసుకున్న ఒప్పందానికి కేబినెట్ ఆమోదం. కర్నూల్‌లో కేన్సర్ ఇనిస్టిట్యూట్‌కు 247 పోస్టులు మంజూరుచేస్తూ కేబినెట్ నిర్ణయం. జులైలో చేపట్టబోయే పలుసంక్షేమ పథకాలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

# అమ్మాయిల అదృశ్యంపై వైసీపీ నేతలు ఎందుకు స్పందించడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఆడుతున్నాడు. పులికి రక్తం మరిగించాడు. అది మనల్ని చంపే వరకు ఆగదు. వాలంటీర్లు తిప్పి కొడితే 6 లక్షల మంది ఉంటారు. ప్రజలు దాదాపు 6 కోట్ల మంది ఉంటారు. బ్రిటీష్ వాడు 5 వేల మందితో మొదట మనదేశాన్ని ఆక్రమించడానికి వచ్చాడు. మన దేశపు ఏజెంట్లతోనే మనల్ని కంట్రోల్ చేశాడు. ఇప్పుడు 6 కోట్ల మందిని కంట్రోల్ చేయడానికి జగన్ లక్షల మంది వాలంటీర్లను ఉపయోగిస్తున్నాడు. దీనిని ఎదుర్కోవడానికి ప్రజలు విజ్ఞానవంతులు కావాలి. ఏం నష్టపోతున్నామో అర్థం చేసుకోవాలి. మనం చెబుతున్న కీలకమైన విషయాన్ని పక్కదారి పట్టించడానికి, ప్రజలకు అసలు విషయం అర్థం కాకుండా చేయడానికి అధికారపార్టీ ఆధ్వర్యంలో నాటకం మొదలైంది. డిబేట్‌ను పక్కదారి పట్టించడానికి వైసీపీ నాయకులు నన్ను వ్యక్తిగతంగా తిట్టినా మీరు పట్టించుకోవద్దు. వాళ్ల ట్రాప్ లో అసలు పడొద్దు. ఈ విషయాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలి. ప్రజల వ్యక్తిగత సమాచారం ఎక్కడికి పోతుందో తెలియజెప్పే బాధ్యత మనపై ఉంది' అని మరోసారి వలంటీర్ వ్యవస్థపై పవన్ షాకింగ్ కామెంట్స్ చేశారు.

# విరాళాల సేకరణలో కమలం టాప్

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్‌కు రూ. 1,547 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్‌కు రూ. 823 కోట్లు వచ్చినట్లు ఏడీఆర్ తన నివేదికలో వెల్లడించింది. బీజేపీకి వచ్చిన విరాళాల్లో సగానికిపైగా ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఉండగా.. 32శాతం కార్పొరేట్ సంస్థల నుంచి వచ్చాయి. మొత్తం విరాళాల్లో 80 శాతం జాతీయ పార్టీలకు రాగా, ప్రాంతీయ పార్టీలకు 19.75 శాతం విరాళాలు వచ్చినట్లు ఏడీఆర్ వెల్లడించింది. ప్రాంతీయ పార్టీలలో బీజేడీకి అత్యధికంగా రూ.622 కోట్లు రాగా అందులో 89.8శాతం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే వచ్చినట్లు ఏడీఆర్ తెలిపింది. డీఎంకేకు రూ. 431 కోట్లు, బీఆర్ఎస్?కు రూ.383 కోట్లు, వైసీపీకి రూ. 330 కోట్ల మేర విరాళాలు వచ్చినట్లు ఏడీఆర్ తన నివేదికలో పేర్కొంది.ఏడు జాతీయ పార్టీలు, ఇరవై నాలుగు ప్రాంతీయ పార్టీలకు మొత్తంగా వచ్చిన విరాళాల్లో రూ. 4,614 కోట్లు (28 శాతం) కార్పొరేట్ రంగం నుంచే రాగా...రూ. 2,634 కోట్లు (16 శాతం) ఇతర వనరుల నుంచి సమకూరాయి. ఆరేళ్లలో ప్రాంతీయ పార్టీలు ప్రకటించిన కార్పొరేట్ విరాళాలు 152% మేర పెరిగాయని వెల్లడించింది. ఈ ఆరేళ్ల కాలంలో అత్యధికంగా (రూ. 4863 కోట్లు) విరాళాలు 2019-20 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే వచ్చాయని చెప్పింది. 2018-19 లో రూ. 4041 కోట్లు, 2021-22లో రూ. 3826 కోట్ల విరాళాలు రాజకీయ పార్టీలకు వచ్చాయి. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), సీపీఐలకు 100 శాతం ఇతర వనరుల ద్వారా విరాళాలు అందాయి. రాజకీయ పార్టీలకు వచ్చే విరాళాల్లో రూ. 20 వేల కంటే తక్కువ ఉంటే దాతలకు సంబంధించిన వివరాలను ఆయా పార్టీలు వెల్లడించనవసరం లేదు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్)? అంతకుముందు ప్రకటించిన నివేదికలో ఎలక్టోరల్? బాండ్స్? రూపంలో తమిళనాడుకు చెందిన డీఎం?కే (ద్రవిడ మున్నేట్ర కజగం) పార్టీకి భారీగా విరాళాలు అందినట్లు ఏడీఆర్ తెలిపింది. 2021-22 మధ్య దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలలో డీఎం?కే రూ. 318 కోట్ల విరాళాలతో అగ్రస్థానంలో నిలిచింది. రూ. 307 కోట్లతో ఒడిశాకు చెందిన బీజేడీ (బిజూ జనతా దళ్), రూ. 218 కోట్లతో బీఆర్?ఎస్(భారత్? రాష్ట్ర సమితి)? తర్వాత స్థానంలో ఉన్నాయి. ఈ మేరకు దేశంలోని 10 ప్రాంతీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా.. రూ. 852 కోట్ల విరాళాలు వచ్చినట్టు.. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్)? గణాంకాలు వెల్లడించాయి.

# పోలవరం నిర్మాణం రాష్ట్రానికే బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)



ఈ భేటీ నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. అందరినీ సమన్వయ పరుస్తూ.. దేబశ్రీ ముఖర్జీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.నారాయణ రెడ్డి, పోలవరం చీఫ్ ఇంజినీర్ సుధాకర్ బాబు, ఆకృతుల విభాగం చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు అలాగే పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈఓ శివనందన్ కుమార్, సభ్య కార్యదర్శి ఎం రఘురామ్ తదితరులు హాజరయ్యారు. ఈక్రమంలోనే డయాఫ్రం వాల్ పై జాతీయ జల విద్యుత్తు పరిశోధన కేంద్రం సమర్పించిన నివేదిక ఆధారంగా డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ ఏయే ప్రతిపాదనలు చేసిందో వాటిని తీసుకోవాలని ఏపీ జలవనరుల శాఖకు సూచించారు. అలాగే ఈ ప్రతిపాదనలపై ఏపీ జలవనరుల శాఖ తన అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలియజేయాలని సూచించారు. ఎక్కడెక్కడ ఏ ఇబ్బంది ఉందని భావిస్తున్నారో వివరించాలన్నారు. ఎలాంటి ప్రత్యామ్నాయం సూచిస్తున్నారో కూడా తెలియజేస్తూ వారం రోజుల్లోగా నివేదిక పంపాలన్నారు.అలాగే డయాఫ్రం వాల్ నిర్మాణం, ఎన్ హెచ్పీపీ నివేదిక తదితర అంశాలపై ఏపీ అభిప్రాయాలను కేంద్రం జలసంఘం నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఆ అభిప్రాయాలపై వారి పరిశీలన, నిర్ణయాలను స్పష్టంగా లిఖిత పూర్వకంగా ఆ తర్వాత వారంలోపు సమర్పించాలని వెల్లడించారు. ఈ రెండింటినీ పరిగణలోకి తీసుకొని రెండు వారా తర్వాత కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలా లేదా పాక్షిక నిర్మాణం చేపట్టాలా అన్నది కేంద్రం చెబుతుందని అన్నారు.

# విందుకు రండి

(మొదటిపేజీ తరువాయి)

చేసేందుకు ప్రతిపక్ష పార్టీలను కూడగట్టడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అంతకుముందు, బీహార్ ముఖ్యమంత్రి, ఏఆజ చీఫ్ నితీష్ కుమార్ జూన్ 23 న పాట్నాలో ప్రతిపక్ష పార్టీల సమావేశాన్ని పిలిచారు. ఇందులో 15 పార్టీలు పాల్గొన్నాయి.ఈ పార్టీలకు కూడా ఆహ్వానం పంపబడింది. ఈ సమావేశంలో మరో 8 పార్టీలు కూడా పాల్గొన బోతున్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే), కొంగు దేశ మక్కల్ కట్చి (కేడీఎంకే), విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పీ), ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, కేరళ కాంగ్రెస్ (జోసెఫ్), కేరళ కాంగ్రెస్ (మణి ) కూడా ఆహ్వానించబడ్డారు.గత సమావేశం విజయవంతమైందని, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ, సమావేశానికి ప్రతిపక్ష పార్టీలను ఆహ్వానిస్తూ.. గత సమావేశం విజయవంతమైందని, అనేక ముఖ్యమైన అంశాలపై చర్చించామని ఖర్గే చెప్పారు. ఇలాంటి చర్చలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని అన్నారు.అయితే, తెలుగు రాష్ట్రాల్లోని అధికార పార్టీలతోపాటు టీడీపీకి ఆహ్వానం అందిందా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# ఏపీ ఉద్యోగులలో కొత్త చిచ్చు

**తిరుపతి, జులై 12 :**

ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నత వ్యవహారంలో 20ఏళ్లుగా అమలవుతున్న నిబంధనల్ని పక్కన పెట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించడం ఉద్యోగుల ఆగ్రహానికి కారణమైంది. పదోన్నతుల్లో ప్రస్తుత కేటగరీలను కాకుండా ఇనిషియల్ క్యాడర్‌ను పరిగణలోకి తీసుకోవాలనే నిర్ణయంపై ఉద్యోగులు భగ్గుమంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల్లో కొత్త రగడ మొదలైంది. ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేపుడు ప్రస్తుతం పని చేసే స్థానంలో సీనియారిటీని కాకుండా, ఉద్యోగి నియామక తేదీ నుంచి సీనియారిటీని పరిగణలోకి తీసుకోవాలనే నిర్ణయం వివాదాస్పదంగా మారింది. దీనిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ ఉద్యోగులు సోమవారం ఆందోళనకు సిద్ధమయ్యారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులపై ప్రభావం చూపించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు రగిలిపోతున్నారు. ప్రభుత్వం ఏక పక్షంగా తీసుకున్న నిర్ణయం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల్ని హరించేలా ఉందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో ఆందోళనకు సిద్ధమయ్యారుప్రభుత్వ ఉద్యోగుల రిజర్వేషన్ల అమలులో ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉద్యోగుల పదోన్నతులపై ప్రభావం చూపించే నిర్ణయంపై కొందరు ఉన్నతాధికారుల కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు. ఉద్యోగ వర్గాల్లో చీలిక తీసుకు వచ్చేందుకే వక్ర భాష్యాలు చెబుతున్నారని మండి పడుతున్నారు. ఉద్యోగులు రకరకాల డిమాండ్లతో ఉద్యమాలు చేస్తుండటంతో వారి మధ్య చీలిక తీసుకొచ్చే క్రమంలో కొత్త వివాదాన్ని సృష్టించారని ఆరోపిస్తున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కింద, ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానంలో ఉన్న ఉద్యోగి కొన్నేళ్ల తర్వాత, తన ఉద్యోగంలో పై స్థానానికి ప్రమోట్ అయినపుడు, పదోన్నతి లభించిన తేదీ నుంచి ఆ తర్వాత వచ్చే ప్రమోషన్‌కు సీనియారిటీ పొందడానికి అర్హత పొందుతారు. దీనిని కాన్‌సీక్వెన్షియల్ సీనియారిటీగా పరిగణిస్తారు. 2001లో ఆర్టికల్ 16(4ఏ)కు 85వ రాజ్యాంగ సవరణ చేయడం ద్వారా దీనిని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు వర్తింప చేశారు. ఈ రాజ్యాంగ సవరణను నాగరాజ కేసులో 2006ల ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. అంతకు ముందు 1995లో విర్పాల్ సింగ్ చౌహాన్ కేసు(1995), అజిత్ సింగ్ (1996) కేసుల్లో సుప్రీం కోర్టు పదోన్నతుల్లో ఇనిషియల్ క్యాడర్ సీనియారిటీని అమలు చేయాలని తీర్పులు ఇవ్వడంతో పెద్ద ఎత్తున ఆందోళన తలెత్తింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌కు చెందిన ఓ వ్యక్తి జూనియర్ అసిస్టెంట్ కేడర్‌లో పనిచేస్తూ, పనిచేసే చోట సీనియారిటీలో ఐదో స్థానంలో ఉంటే , అతని కంటే ఒకటి నుంచి నాలుగు స్థానాల్లో ఉన్న ఉద్యోగులు ఓపెన్ క్యాటగిరీ, బీసీ క్యాటగిరీలకు చెందిన వారు ఉన్నారని అనుకుందాం. ఆ సమయంలో "సీనియర్ అసిస్టెంట్" క్యాడర్‌లో ప్రమోషన్లు ఇవ్వాల్సి వస్తే ఎస్సీ, ఎస్టీలకు తగినంత ప్రాతినిధ్యం లేకపోతే,ఐదో స్థానంలో ఉన్న రిజర్వుడు అభ్యర్థికి అవకాశం ఇవ్వాలి. అతని తర్వాత ఒకటి నుంచి నాలుగు స్థానాల్లో ఉన్న వారికి ఆ తర్వాత ప్రమోషన్లు లభిస్తాయి. సీనియర్ అసిస్టెంట్ నుంచి తర్వాత సూపరింటెండెంట్ స్థానానికి పదోన్నతులు కల్పించాల్సి వచ్చినపుడు తొలుత ప్రమోషన్ లభించిన రిజర్వుడు అభ్యర్థులకు మొదట సీనియారిటీ ఉంటుంది. సీనియర్ అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్ పదోన్నతి ఇవ్వాల్సి వస్తే సీనియర్ అసిస్టెంట్లలో సీనియర్లకు మొదటి పదోన్నతి లభించాల్సి ఉంటుంది. ఆ విభాగంలో అప్పటికే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు తగినంత ప్రాధాన్యత ఉంటే అప్పుడు అతని మొదటి నియామక తేదీని పరిగణలోకి తీసుకుంటారు. సీనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లో ఎస్సీ,ఎస్టీ అభ్యర్థికి వచ్చిన సీనియారిటీ రిజర్వేషన్ ద్వారా వచ్చినందున, గతంలో అతను జూనియర్ అసిస్టెంట్ క్యాటగిరీలో ఐదో స్థానంలో ఉన్నందున అక్కడి సీనియారిటీని పరిగణలోకి తీసుకోవడాన్నే క్యాచ్ అప్ రూల్ థియరీగా పరిగణిస్తారుఈ విధానంలో తమకు ఎక్కువ నష్టం జరుగుతోందని దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరగడంతో 86వ రాజ్యాంగ సవరణ చేశారు. ఉద్యోగి పని చేసే స్థానంలో సీనియారిటీ కాకుండా అతను ఉద్యోగంలో చేరిన తేదీని పరిగణలోకి తీసుకుని పదోన్నతులు కల్పిస్తే అవకాశాలే దక్కవని ఆందోళనలు జరిగాయి. క్యాచ్ అప్ థియరీ, ఇనిషియల్ క్యాడర్ సీనియారిటీల వల్ల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఎక్కువ నష్టం జరుగుతోందని గుర్తించి 2001లో 85వ రాజ్యాంగ సవరణ చేశారు. ఫలితంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు కాన్‌సీక్వెన్షియల్ సీనియారిటీ వర్తించడం ప్రారంభమైందిదీని ప్రకారం షరూల్ ఆఫ్ రిజర్వేషన్ల ద్వారా పదోన్నత పొందిన తర్వాత, పదోన్నతి లభించిన తేదీ నుంచి వారికి సీనియారిటీ లభిస్తుంది. స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్ 33కు అదనంగా దీనిని చేర్చారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే సమయంలో అయా క్యాడర్లలో ఎస్సీ, ఎస్టీలకు తగినంత ప్రాతినిధ్యం లేకపోతే మాత్రమే రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తిస్తుంది. అలా కాకుండా తగినంత ప్రాతినిధ్యం ఉంటే వారికి సాధారణ సీనియారిటీ ఆధారంగానే రిజర్వేషన్ వర్తిస్తుంది. ఇప్పుడు ఆకస్మాత్తగా రిజర్వేషన్ల తుట్టెను ఏపీ ప్రభుత్వం కదపడం వెనుక కుట్ర ఉందని ఉద్యోగులు చెబుతున్నారు. ఉద్యోగుల్లో చీలిక తీసుకు రావడానికి ఇలా చేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉద్యోగుల పదోన్నతుల్లో సరైన అవగాహన లేకుండా మధ్య స్థాయి అధికారుల ప్రమేయంతో కీలక నిర్ణయం తీసుకోవడం వెనుక దురుద్దేశాలు, వివక్ష దాగి ఉన్నాయని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. రిజర్వేషన్లపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న కొందరు ఐఏఎస్ అధికారులే దీనికి కారణమని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# తెలంగాణలో 8 శాతం పెరిగిన పచ్చదనం

**హైదరాబాద్ జులై 12**



తెలంగాణలో పచ్చదనం8 శాతం పెరిగినట్లు మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో గ్రీనరీ పెరగలేదని, తెలంగాణలో గ్రీనరీ పెరిగిన శాతం అత్యధికంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో పచ్చదనం మూడు శాతం పెరిగినట్లు గ్రీన్ బెల్ట్ అండ్ రోడ్ ఇన్స్‌టిట్యూట్ ప్రెసిడెంట్ఎరిక్ సోల్‌హెమ్ ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో తెలంగాణ సర్కార్ చేపడుతున్న హరితహారాన్ని ఆయన ప్రశంసించారు. తెలంగాణ తన గ్రీనరీని మూడు శాతం పెంచుకుందని, ఇదో అద్భుతమైన పయత్నమని ఆయన అన్నారు. ఎరిక్ తన ట్వీట్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. ఇలాంటి హై క్వాలిటీ ఉన్న మొక్కల్ని నాటడడం వల్లే ఆ గ్రీనర్ పెరిగినట్లు ఎరిక్ తన ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు. ఆరోగ్యకరమైన మొక్కల్ని మళ్లీ ఈ సీజన్‌లోనూ నాటేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఎరిక్ తన ట్వీట్‌లో తెలిపారు.

# అద్దె ఇంటికి రాహుల్....


**న్యూఢిల్లీ, జులై 12:**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ త్వరలోనే కొత్త ఇంటికి షిఫ్ట్ అవనున్నారు. ఆయనపై అనర్హతా వేటు పడిన తరవాత అధికారిక నివాసం ఖాళీ చేసి తల్లి సోనియా గాంధీ ఇంటికి వెళ్లిపోయారు. అప్పటి నుంచి కొత్త ఇంటి కోసం వెతుకుతున్నారు. ఇన్నాళ్లకు ఆయన అవసరాలకు తగ్గట్టుగా ఓ ఇల్లు దొరికినట్టు సమాచారం. కాంగ్రెస్ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ ఇంట్లోనే ఆయన అద్దెకు ఉంటారని తెలుస్తోంది. త్వరలోనే రాహుల్ షిఫ్ట్ అవనున్నట్టు విశ్వసనీయ వర్గాలు చెప్పాయి. ఇన్నాళ్లూ షీలా దీక్షిత్ ఇంట్లో ఆమె కొడుకు ఉన్నారు. ఇప్పుడాయన అక్కడి నుంచి వేరే చోటకు షిఫ్ట్ అవుతున్నారు. అందుకే రాహుల్ ఈ ఇంటికి రానున్నారు. అంతే కాదు. రాహుల్ ఆ ఇంటిని చూసి చాలా బాగుందని చెప్పారట. వీలైనంత త్వరగా షిఫ్ట్ అయ్యేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. రాహుల్ రాజకీయాల్లోకి వచ్చిన తరవాత తొలిసారి ఇలా అద్దె ఇంట్లో ఉండనున్నారు. అయితే..దీనిపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. సోర్సెస్ ద్వారా తెలిసిందేంటంటే...రాహుల్ వారం క్రితమే ఈ ఫ్లాట్‌ని ఫైనలైజ్ చేశారు. అంతకు ముందు తన అధికారిక నివాసాన్ని వీడే క్రమంలో రాహుల్ చాలా ఎమోషనల్ అయ్యారు. ఆ ఇంటితో తనకు ఎన్నో జ్ఞాపకాలున్నాయని చెప్పారు. ఆ తరవాత తన తల్లి సోనియా ఇంటికి వెళ్లారు. పరువు నష్టం దావా కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి చుక్కెదురైంది. రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ సూరత్‌కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని పిటిషన్ వేయగా...దాన్ని గుజరాత్ హైకోర్టు తిరస్కరించింది. 2019 ఎన్నికల ప్రచారంలో మోదీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యలపై ఓ బీజేపీ ఎంపీ సూరత్ కోర్టుని ఆశ్రయించారు. రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు పెట్టారు. దీనిపై విచారణ జరిపిన సూరత్ కోర్టు..ఈ ఏడాది మార్చి 23న రాహుల్‌ని దోషిగా తేలుస్తూ సంచలన తీర్పునిచ్చింది. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. అప్పటి నుంచి రాహుల్ దీనిపై న్యాయపోరాటం చేస్తున్నారు. అందులో భాగంగానే...సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుని సవాల్ చేస్తూ రాహుల్ గుజరాత్ హైకోర్టులో పిటిషన్ వేశారు. కానీ...కోర్టు మాత్రం ఆ పిటిషన్‌ని నిరాకరించింది. జస్టిస్ హేమంత్ ప్రచ్ఛక్‌తో కూడిన సింగిల్ బెంచ్ దీన్ని కొట్టివేసింది. ఇదే కేసులో లోక్‌సభ సభ్యత్వమూ కోల్పోయారు రాహుల్. ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 8 (3) ప్రకారం...ఎవరైనా పార్లమెంట్ సభ్యుడు లేదా సభ్యురాలు ఏదైనా నేరంలో దోషిగా తేలినా, కనీసం రెండేళ్ల జైలు శిక్ష పడినా ఆ సభ్యత్వాన్ని రద్దు చేస్తారు. ఈ కోర్టు తీర్పు ఆధారంగా...లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్‌పై చర్యలు తీసుకున్నారు. "రాహుల్? గాంధీపై 10కిపైగా క్రిమినల్? కేసులు ఉన్నాయి. ప్రస్తుతం దోషిగా తేలిన కేసు తర్వాత కూడా పలు కేసులు దాఖలయ్యాయి. వీర్? సావర్కర్? మనవడు కూడా కేసు వేశారు. ఏదిఏమైనా.. మోదీ ఇంటి పేరు వివాదంలో పడిన శిక్షతో రాహుల్? గాంధీకి అన్యాయం జరిగింది అనడానికి ఏం లేదు! ఈ తీర్పు సరైనదే. సూరత్? కోర్టు ఆదేశాలపై జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు " అని గుజరాత్? హైకోర్టు తీర్పునిచ్చింది.

# వివేకా హత్య కేసు చార్జిషీటులో తప్పిదాలు

**కడప, జులై 12:**

వివేకా హత్య కేసులో సిబిఐకి మరోసారి చుక్కు ఎదురైంది. వివేకా హత్య కేసులో సిబిఐ దాఖలు చేసిన చివరి ఛార్జ్ షీట్ నాంపల్లి సీబీఐ కోర్టు తిరస్కరించింది. టెక్నికల్ కారణాలను చూపెడుతూ సీబీఐ కోర్టు ఆ ఛార్జ్ షీట్‌ను వెనక్కి పంపింది. ఇంతకీ సీబీఐ కోర్టు ఎందుకు ఛార్జిషీట్‌ను రిజెక్ట్ చేసింది వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ దాఖలు చేసిన చార్జిషటును కోర్టు వెనక్కి పంపింది. సాంకేతిక తప్పిదాల కారణంగా సీబీఐ కోర్టు వెనక్కి పంపించింది. దీంతో సీబీఐ మళ్లీ ఛార్జ్ షీట్‌ను రీసబ్మిట్ చేసింది. హైకోర్టులో దస్తగిరి అప్రూవర్‌పై వేసిన పిటిషన్‌పూ విచారణ జరగనుంది. ఛార్జ్ షీట్ రీ సబ్మిట్ చేసినట్టు కోర్టుకు సీబీఐ తెలిపింది. వైఎస్ వివేకా హత్య కేసు దర్యాప్తును జూన్ 30వ తేదీలోపు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు గతంలో సీబీఐకి డెడ్ లైన్ పెట్టింది. ఈ మేరకు జూన్ 30 వరకూ దర్యాప్తును దాదాపుగా పూర్తి చేసిన సీబీఐ.. హైదరాబాద్ సీబీఐ కోర్టులో జూన్ 30న అదనపు ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఇందులో పలు కీలక అంశాల్ని ప్రస్తావించింది. అయితే ఈ ఛార్జిషీట్‌ను సీబీఐ కోర్టు తిరస్కరించింది. తప్పిదాలు సరి చేసి



మళ్లీ సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ విషయాన్ని హైకోర్టులో దస్తగిరి పిటిషన్ విచారణ సందర్భంగా సీబీఐ అధికారులు వెల్లడించారు. దీంతో ఛార్జిషీట్ తిరస్కరణ అంశం బయటపడింది. అయితే గతంలోనూ పలు ఛార్జిషీట్లు సాంకేతిక కారణాలతో తిరస్కరణకు గురైన సందర్భాలు ఉండటంతో ఈ వ్యవహారంపై హైకోర్టుకు తాజా అంశాన్ని సీబీఐ అప్‌డేట్ చేసినట్లయింది. వివేకా కేసులో సీబీఐ దర్యాప్తు పూర్తి చేసేందుకు సుప్రీంకోర్టు జూన్ 30 డెడ్ లైన్ పెట్టినందున ఈ దర్యాప్తు పూర్తయిందా లేదా అన్న అంశంపై సస్పెన్స్ కొనసాగుతోంది. డెడ్ లైన్ ముగిసే రోజు సీబీఐ ఛార్జిషీట్ అయితే దాఖలు చేసింది. కానీ అది తుది ఛార్జిషీటా కాదా అన్న అంశంపై క్లారిటీ లేదు. అలాగే సుప్రీంకోర్టును సీబీఐ మరోసారి దర్యాప్తు గడువు పెంచమని కూడా కోరకపోవడంతో ఈ ఉత్కంఠ మరింత పెరిగింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య ముందస్తు కుట్ర ప్రకారమే జరిగిందని సీబీఐ చెబుతోంది. నిందితులు ఎర్రగంగిరెడ్డి, సునీల్‌యాదవ్, ఉమాశంకర్‌రెడ్డి, దస్తగిరి ప్రత్యక్షంగా హత్యలో పాల్గొన్నారని.. తర్వాత సాక్ష్యాల ధ్వంసంలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి పాల్గొన్నట్లు తెలిపింది. ఇప్పటికే అరెస్టయిన ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని ఏ7గా, ఆయన సన్నిహితుడు ఉదయ్‌కుమార్‌రెడ్డిని ఏ6గా పేర్కొంది. వాస్తవానికి ఈ వివరాలను ఇదివరకు కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లోనే తెలియజేసింది. వివేకా హత్య కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్‌తో కలిపి మొత్తం 3 ఛార్జ్ షీట్‌లు దాఖలు చేసింది. ఈ క్రమంలోనే సీబీఐ కోర్టు నిందితులకు రిమాండ్ పొడిగించింది. తదుపరి విచారణ జూలై 14 కు సీబీఐ కోర్టు వాయిదా వేసింది. నేటితో సిబిఐకు సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు పూర్తౌంది. అవసరాన్ని బట్టి విచారణ గడువును పొడిగిస్తామని గతంలో సుప్రీం కోర్టు స్పష్టత ఇచ్చింది. విచారణ గడువు విషయంలో సిబిఐ ఎలాంటి విజ్ఞప్తి చేయలేదు.

# ఇవాళ పురందరేశ్వరీ బాధ్యతలు

**విజయవాడ జులై 12 :**

ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురందేశ్వరి గురువారం బాద్యతలు స్వీకరించబోతున్నారని.. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు చేశామని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 9.30 గన్నవరం ఎయిర్ పోర్టుకి చేరుకుంటారని.. భారీ ర్యాలీగా విజయవాడ రాష్ట్ర కార్యలయానికి చేరుకుని ఉదయం 11 గంటలకి బాధ్యతలు పురందేశ్వరి బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. 12 గంటలకి కార్యకర్తలతో సమావేశంలో పాల్గొంటారు.. సోము వీర్రాజు పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తారని తెలిపారు. పార్టీ సహ ఇన్ ఛార్జి సునీల్ ధియోధర్, సోము వీర్రాజు, మాజీ సిఎంకిరణ్ కుమార్ రెడ్డి, సత్యకుమార్, ఎంపి సిఎం రమేష్, జీవీఎల్ సహా కీలక నేతలంతా



పాల్గొంటారని తెలిపారు. వచ్చే ఎన్నికలలో పురందేశ్వరి నేతృత్వంలో బిజెపి ముందుకు వెళుతుందని.. ఎపి ప్రజలు బిజెపి వైపే ఉంటారనే నమ్మకముందని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 16 న విజయవాడలో జిల్లా అద్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం..రాబోయే పది నెలల కార్యాచరణపై చర్చిస్తాం ..ఈ సమావేశంలో ఎపి ఇన్ చార్జి మురళీధర్, శివప్రకాష్ జీ పాల్గొంటారని తెలిపారు.

# టీడీపీ, జనసేనతో పొత్తుపై కేంద్ర మంత్రి క్లారిటీ

**అనంతపురం, జులై 12:**


ఆంధ్రప్రదేశ్ లో పొత్తుల రాజకీయాలు ఓ క్లారిటీకి రావడం లేదు. టీడీపీ ఎవరితో కలుస్తుంది.. జనసేన టీడీపీతో కలుస్తుందా లేదా ..ఇంతకీ బీజేపీ వైఖరీ ఏంటి ? అంటూ చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఓ వైపు అధికారపక్షం విపక్ష కూటమి ఏర్పడకూడదని ప్రయత్నాలు చేస్తోంది. మరో వైపు ఇతర పార్టీలు పొత్తుల చర్చలు జరుపుతున్నాయో లేదో స్పష్టత లేదు. ఇలాంటి సమయంలో కేంద్ర మంత్రి నారాయణస్వామి అనంతపురం జిల్లాకు వచ్చారు. ఏపీలో పొత్తులు ఉంటాయని.. బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. అయితే నారాయణ స్వామి మాటలకు అంత ప్రాధాన్యం లభించలేదు. కానీ.. అదే పొత్తు ఉంటుందన్న సంకేతాలను మెల్లగా ప్రజల్లోకి పంపారన్న అభిప్రాయం మాత్రం బలపడుతోంది. రాజకీయ పార్టీలన్నీ ఓ వ్యూహం ప్రకారం ఉంటాయి. పొత్తుల గురించి చర్చలు జరిపినా జరపకపోయినా ఎవరూ చెప్పుకోరు. సమయం .. సందర్భం.. తమ పొత్తుల వల్ల విజయం ఖాయం అన్న వాతావరణం ఏర్పాటు చేసేదాకా వ్యూహాత్మకం సాగదీసి అప్పుడు ప్రకటన చేస్తారు. ప్రస్తుతం ఏపీలో అలాంటి పరిస్థితే ఉందన్న



అభిప్రాయం వినిపిస్తోంది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తాము టీడీపీతో కలిసి వెళ్తామని ప్రకటించారు. బీజేపీని కూడా కలుపుకుని వెళ్తామని చెప్పారు. ఆ తర్వాత ఎలాంటి చర్చలు జరగలేదు. కానీ.. బహిరంగంగానే. అంతర్గతంగా ఆ మూడు పార్టీలు చర్చల్లో ఉన్నాయన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. అందుకే బీజేపీకి చెందిన కీలక నేతలు తరచూ వచ్చి.. టీడీపీతో పొత్తుల గురించి మాట్లాడుతున్నారని అంటున్నారు. నిజానికి టీడీపీ, జనసేన పార్టీలు పొత్తుల విషయంలో చాలా క్లారిటీగా ఉన్నాయని అంతర్గతంగా పూర్తి స్థాయిలో చర్చలు కూడా పూర్తి చేసుకున్నారు. ఎవరెవరు ఎక్కడెక్కడ పోటీ చేయాలన్నది కూడా ఖరారు చేసుకున్నారన్న చర్చ నడుస్తోంది. ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. ఆయన పెద్దగా దృష్టి పెట్టని కొన్ని నియోజకవర్గాలే.. జనసేన ఖాతాలో పడతాయని.. కొన్ని సీట్ల గురించి సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే ఈ అంశంపై రెండు పార్టీలు గుంభనంగానే ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే..అధికారికంగా పొత్తుల ప్రకటన కూడా చేయలేదు. అందుకే.. రెండు పార్టీల వ్యూహంపై ఆసక్తి ఏర్పడింది. ఏపీలో కూడా ఐదు రాష్ట్రాలతో పాటు ఎన్నికలు జరుగుతాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. దానిపై ఈ నెలలోనే క్లారిటీ వస్తుంది. ఈ నెలలో అసెంబ్లీ రద్దు కోసం నిర్ణయం తీసుకోకపోతే.. ఐదు రాష్ట్రాలతో పాటు ఎన్నికలు జరగవు. అంటే.. ముందస్తు లేనట్లే. అప్పుడు వచ్చే మార్చిలో ఎన్నికలు జరుగుతాయి. అంటే ఎనిమిది నెలల గడువు ఉంటుంది. ఇప్పుడే పొత్తులు ప్రకటించుకోవడం రాజకీయంగా మంచి వ్యూహం కాదని.. అందుకే.. ఏదైనా ఎన్నికల తర్వాతనే అధికారిక ప్రకటన చేయాలన్నట్లుగా అన్ని పార్టీలు ఉన్నట్లుగా చెబుతున్నారు. కానీ తమ పార్టీల కూటమి ఉంటుందన్న సంకేతాలను మాత్రం ప్రత్యక్షంగానో.. పరోక్షంగానే పంపుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# జన్మభూమి కమిటీలకు, వలంటీర్లకు తేడా ఏం లేదు

**విజయవాడ, జులై 12 :**



వాలంటీర్లపై వస్తున్న విమర్శల నేపథ్యంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు విజయవాడ ఎంపీ కేశినేని నాని. గతంలో జన్మభూమి కమిటీలు ఉంటే? ఇప్పుడు వాలంటీర్లు వచ్చారన్నారు. ఇద్దరికీ పెద్ద తేడా లేదన్న ఆయన అందరినీ విమర్శించడం సరికాదన్నారు. ప్రతి రాజకీయ వ్యవస్థలో మంచి,చెడు రెండు ఉంటాయన్న అన్నారు. అంతేకాదు.. అధికారులైనా.., ఎంపీలు అయినా, వాలంటీర్లు అయినా పార్టీలకతీతంగా పనిచేయాలని సూచించారు. వాలంటీర్ వ్యవస్థ బాగుంటే కంటిన్యూ చేస్తామని చంద్రబాబు కూడా హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు కేశినేని నాని. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు విజయవాడ పార్లమెంట్ నుంచి టీడీపీ తరపున గెలిచారు ఎంపీ కేశినేని నాని. అయితే, ఇటీవల గత కొంతకాలంగా ఆయన చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతున్నాయి. కొద్ది రోజులుగా అతను తరచూ పార్టీ హైకమాండ్‌పై చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ పరంగా, రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి.

## మైనర్ ప్రేమజంట ఆత్మహత్య

**సిద్దిపేట**



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేటలో విషాదం నెలకొంది. బుధవారం తెల్లవారుజామున ఒక ప్రేమ జంట ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతులు భగీరథ్ (17), నేహా (16) ఇద్దరు మైనర్లుగా గుర్తించారు. భగీరథ్ ఇంట్లో ఎవరులేని సమయంలో జంట ఆత్మహత్య చేసుకుంది. ఇద్దరు కులాలు వేరు కావడంతో తమ ప్రేమను అంగీకరించరని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు సమాచారం. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారు.

## కత్తులతో బెదిరించి?

**రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుండగులు కత్తులతో బెదిరించి దోచుకున్న ఘటన జరిగింది. స్థానిక శివాలయం గుడి సమీపంలోని వెంకటయ్య సిద్దయ్య ఇద్దరు లేబర్ పని చేసుకుని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో ఇద్దరు దుండగులు వచ్చి ఒక్కసారిగా కత్తులతో బెదిరింపులకు పాల్పడ్డారు. పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి ఇద్దరిని తీసుకువెళ్లి కత్తులు చూపించి వారి వద్ద నుండి 12 వేల రూపాయలు రెండు సెల్ ఫోన్లు తీసుకుని వెళ్ళిపోయారు.
భయాందోళనకు గురైన ఇద్దరు బాధతులు అక్కడే ప్రయాణిస్తున్న వ్యక్తులకు విషయం చెప్పారు. వారు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులకు బాధితులు వివరాలు చెప్పారు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

## నిర్లక్ష్యం పై సస్పెన్షన్ వేటు

**ఏలూరు**

పులిరామన్నగూడెం గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థి గోగుల అఖిల్ వర్ధన్ రెడ్డి మృతి సంఘటనకు సంబంధించి విధులలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత గిరిజన సంక్షేమ పాఠశాల సిబ్బంది ని సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పులిరామన్నగూడెం గిరిజన సంక్షేమ పాఠశాల (బాయ్స్) ప్రధానోపాధ్యాయుడు ఎం. చిన గంగరాజు, డిప్యూటీ వార్డెన్ కె. శ్రీనివాస్, నైట్ వాచ్ మెన్ ఎం. రాజేష్ లను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తరువులు జారీ చేయడం జరిగిందన్నారు. సంఘటనపై ఇప్పటికే పోలీస్ అధికారులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారని, నిందితులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు.

## రేషన్ డీలర్ పై కేసు నమోదు

**నెల్లూరు**

నెల్లూరు జిల్లా కలువాయి మండల కేంద్రం లోని 13వ రేషన్ దుకాణం పై విజిలెన్స్ దాడులు జరిగాయి. విజిలెన్స్, సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ అధికారులు కలువాయి మండల కేంద్రం లోని పలు రేషన్ దుకాణాలను సాధారణ తనిఖీలు చేయగా 13 వ రేషన్ దుకాణం లో అవకతవకలు వున్నట్లు గుర్తించారు. సుమారు 3000 వేల కిలోలకు పై చిలుకు రేషన్ బియ్యం తక్కువగా వున్నాయి. ,రేషన్ షాప్ డీలర్ పై 6 ఏ .కేసు తో పాటు క్రిమినల్ కేసు నమోదు చేసామని విజిలెన్స్ .సి. ఐ పెంచల్ రెడ్డి తెలిపారు

## జనసేన నిరసన

**నూజివీడు**

నూజివీడు పట్టణంలో చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో నిర సన తెలిపి ప్రభుత్వానికి,స్థానిక నాయకులకు వ్యతిరే కంగా నినాదాలు చేసిన జనసేన నాయకులు అనంత రం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జనసేన అధి నేత పవన్ కళ్యాణ్ ఫోటోకి పాలాభిషేకం చేసిన జన సేన నాయకులు,కార్యకర్తలు.నిన్న అదే చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో వాలంటీర్లు,వైఎస్ఆర్సిపి నాయకులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటోను చెప్పులతో కొట్టించడాన్ని ఖండించిన జనసేన నాయకులు.అనంత రం జనసేన నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వాలంటీర్ల పై మాట్లాడిన మాటలను వక్రీకరించి కావా లని వాలంటీర్ల ద్వారా పవన్ కళ్యాణ్ ఫోటోనీ చెప్పు లతో కొట్టించటం నూజివీడు ఎమ్మెల్యే పతనానికి నాం ది అని త్వరలో జనసేన పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వాలంటీర్లు కూడా ప్రభుత్వం నుండి జీతా లు తీసుకుంటూ వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంలోని వైసీపీ నాయకులు పై ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్య క్తం చేసారు.

## టీడీపీ-వైసీపీ నాయకుల ఘర్షణ-గాయాలు

**తాడిపత్రి**

అనంతపురం జిల్లా తాడిపత్రిలో వైసీపీ, టీడీపీ నాయకులు ఒకరిపై ఒకరు పరస్పరం దాడి చేసుకున్నారు. తాడిపత్రి రూరల్ పరిధిలోని గన్నేవారిపల్లి కాలనీ అభివృద్ధిపై వైసీపీ- టీడీపీ నాయకులు ఒకరిపై మరొకరు అధికారుల దృష్టికితీసుకువెళ్లి ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ విషయంపైఘర్షణ పడ్డారు. ఘర్షణలో టీడీపీకి చెందిన నలుగురికి,వైసీపీకి చెందిన ముగ్గురికి గాయాలయ్యాయి. ఘటనపైటౌన్, రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఓట్ల గల్లంతుపై ఈసీ సీరియస్

**న్యూఢిల్లీ, జులై 12 :**

ఏపీ ఎన్నికల కమిషనర్ ముఖేశ్ కుమార్ మీనాను కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీకి పిలిచింది. సీఈసీ పిలుపుతో ఆయన ఈరోజు ఢిల్లీకి వెళ్లారు. రాష్ట్రంలో భారీగా ఓట్లు గల్లంతు అయ్యాయని విపక్షాలు, ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆయనను సీఈసీ ఢిల్లీకి పిలిచినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలు, స్థానిక యంత్రాంగం ఇష్టారీతిన ఓట్లు రేచ్చడం, తొలగించడంపై కేంద్ర ఎన్నికల సంఘానికి పలు పార్టీల నేతలు, స్వచ్ఛంధ సంస్థలు పిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన అధికారులు, పోలీసు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల సీఈసీ కూడా ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ముఖేశ్ కుమార్ మీనాను ఢిల్లీకి పిలవడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే వచ్చేటప్పుడు ఏపీ ఓటర్ల జాబితాతో పాటు ముఖ్యమైన ఫైళ్లను కూడా వెంట తీసుకు రావాలని కూడా చెప్పినట్లు సమాచారం. చూడాలి మరి ఏం జరగనుందో. ఓటరు ధ్రువీకరణ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో భారీగా దొంగ ఓట్లు గుర్తించినట్లు ఇటీవలే చంద్రబాబు తెలిపారు. ఇప్పటి వరకు 20 లక్షలకు పైగా ఫేక్ ఓట్లను గుర్తించామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇలాంటి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల అధికారిని కోరుతూ.. అందుకు సంబంధించిన సాక్ష్యాధారాలను అందిజేశామని చంద్రబాబుకు నేతలు వివరించారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించకపోవడం, దొంగ ఓట్లు నమోదు చేయించడం, టీడీపీ అనుకూలం అని భావించే వారి ఓట్లను తీసేయడం, ఒక బూత్ లోని ఓట్లను మరో బూత్ లోకి మార్చడం వంటి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారిని కోరినట్లు టీడీపీ నాయకులు చంద్రబాబుకు వివరించారు. వైసీపీ దొంగ ఓట్ల అక్రమాలకు పాల్పడటమే కాకుడా.. ఆ నిందను టీడీపీపై వేస్తోందని.. ఈ చర్యను పూర్తి స్థాయిలో అడ్డుకోవాలని చంద్రబాబు నేతలకు సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో ఓటర్ వెరిఫికేషన్ ను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని చెప్పారు. అలా వైసీపీ అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. అర్హులు కాని వారికి ఓట్ల విషయంలో ఉద్దేశపూర్వకంగానే తప్పులు చేసే అధికారులు ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని చంద్రబాబు నేతలతో సమీక్ష సందర్భంగా హెచ్చరించారు. ప్రకాశం జిల్లాలో పలు ప్రాంతాల్లో ఓటర్ల జాబితాలో అక్రమాలకు తెరలేపుతున్నట్లు గుర్తించామని టీడీపీ నేత దామచర్ల జనార్దన్ ఆరోపించారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే ఇంటి నంబర్ తో పదుల సంఖ్యలో ఓట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇలా దొంగ ఓట్లు నమోదు చేసేందుకు కొంత మంది అధికారులు వైసీపీ పార్టీకి సహకరిస్తున్నారని ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అన్నా క్యాంటీన్ల గురించి కూడా చంద్రబాబు మాట్లాడారు. రేపటి రోజుల్లో సీఎం జగన్ పదవి పోతే మనమే అన్నా క్యాంటీన్ ద్వారా ఇంత కూడు పెడదాం అంటూ కామెంట్లు చేశారు.

# ఒకటి, రెండు రోజుల్లో కేబినెట్ విస్తరణ

**హైదరాబాద్, జులై 12 :**

కేంద్ర మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. మొత్తం 22 మందిని తొలగించి వారి స్థానంలో కొత్త వారికి ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఏపీ, తెలంగాణ నుంచి ఎవరికి అదృష్టం వరిస్తుందో? అని ఆసక్తి నెలకొంది. కేంద్ర కేబినెట్ లో మార్పులు ఖాయంగా కనిపిస్తుంది. ప్రధాని మోదీ ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లనున్నారు. మోదీ విదేశీ పర్యటనకు ముందే కేబినెట్ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కేబినెట్ నుంచి తొలగించే అవకాశం ఉంది. ఆయన స్థానంలో తెలంగాణ నుంచి బండి సంజయ్, సోయం బాపూరావు, కె.లక్ష్మణ్ ఒకరికి కేంద్ర మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏపీ నుంచి సీఎం రమేష్ కు ఛాన్స్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకూ కేంద్ర కేబినెట్ లో ఏపీకి స్థానం కల్పించకపోవడంతో... తాజా మంత్రివర్గ విస్తరణలో ఏపీ బీజేపీ నేతలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రాజీనామా చేసిన బండి సంజయ్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని ఇటీవల జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఆయనను జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. అయితే మంత్రివర్గ కూర్పులో బండి సంజయ్ కు ఛాన్స్ దక్కుతుందో? లేదో? బుధవారం వరకూ వేచిచూడాల్సి ఉంది.బీజేపీ అధిష్ఠానం ఇప్పటికే రెండు సార్లు అత్యున్నత మీటింగ్ నిర్వహించింది. అయినా కేబినెట్ మార్పులపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. అనూహ్యమైన మార్పులు చేయడానికి సిద్ధం కావడం వల్లే ఆలస్యం అవుతోందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. మొత్తం 22 మంది కేంద్ర మంత్రులపై వేటు వేయడానికి మోదీ ప్రభుత్వం సిద్ధమైందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల కిషన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నియమించడంతో ఆయన స్థానంలో ఎవరిని తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరికి అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది.మోదీ విదేశీ పర్యటనకు ముందే కేంద్ర మంత్రివర్గంలో మార్పులు చేయబోతున్నట్లు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇటీవల కొందరు మంత్రులతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, భూపేందర్ యాదవ్, కిరెన్ రిజిజుతో సహా పలువురు కేంద్ర మంత్రులు జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. వీరిని మంత్రి వర్గం నుంచి తొలగిస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభంకానున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ ఇప్పటి నుంచే సమాయత్తమవుతోంది. పాత మిత్రులను దగ్గరకు చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్డీఏ నుంచి బయటకు వెళ్లిన పార్టీలను మళ్లీ కూటమిలోకి ఆహ్వానిస్తోంది. ఈ నెల 18న ఎన్డీఏ సమావేశానికి హాజరుకావాలని పలు ప్రాంతీయ పార్టీలను ఆహ్వానించింది.

# షాదిఖానా నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

## మర్కజ్ ఇంతేజామిా కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా

**మెట్ పల్లి**




మెట్ పల్లి పట్టణంలో జరుగుతున్న షాదిఖానా నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని మెట్ పల్లి మర్కజ్ ఇంతేజామిా కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషాఅన్నారు. బుధవారం పట్టణంలోని బీడీ కాలనీలో జరుగుతున్న షాదీఖానా నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో షాదీఖానా నిర్మాణ పనులను ప్రారంభించి సుమారు 7 నెలలు గడుస్తున్నప్పటికీ పనులను పూర్తి చేయడం లేదన్నారు. పనులు ప్రారంభించే సమయంలోనే ఆరు నెలల్లో పూర్తి చేస్తామని ప్రజా ప్రతినిధులు మాట ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఏడు నెలలు గడుస్తున్నప్పటికీ పనులు అసంపూర్తిగానే కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సాధికార నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా పనులు నేటికీ పూర్తి కావడం లేదన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ఉన్న నేపథ్యంలో పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. వర్షాకాలంలోపే నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి షాదీ ఖానా నిర్మాణం చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ పనులు నేటికీ పూర్తి చేయడం లేదన్నారు. నిర్మాణ విషయమై కాంట్రాక్టర్ ను అడిగితే ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కావడం లేదని చెబుతున్నారని, కేవలం ముస్లిం మైనార్టీలకు సంబంధించి మాత్రమే బిల్లులను ఎందుకు నిలిపిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ముస్లిం మైనార్టీలను చిన్నచూపు చూస్తుందని, కేవలం వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. కాగా వచ్చే మూడు నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో అంతలోపే నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పనులను పూర్తి చేసి షాదికానను ముస్లిం మైనార్టీలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు ముతిబుల్ రెహమాన్, అబ్దుల్ నయీం, ఫెరోజ్, మొకీం, మదర్, రహీముద్దీన్, సాదక్, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే



**బద్వేలు**

బద్వేలు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ, రితీష్ కుమార్ రెడ్డి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్ లోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. భవిష్యత్ కార్యాచరణ,ప్రణాళికను పార్టీ బలోపేతానికై చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. . ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ×యువగళం పాదయాత్రను బద్వేలు నియోజకవర్గంలో అశేష జనవాహిని మధ్య దిగ్విజయంగా నిర్వహించారని,కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొంటూ,ఓటర్ వెరిఫికేషన్,ఇంటింటికి సర్వే,మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారికి సూచించారు.

## కాంగ్రెస్ అందోళన



**హైదరాబాద్**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్ ల ముందు కాంగ్రెస్ శ్రేణులు సిఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసాయి. కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహ దీక్ష ను పక్కదారి పట్టించేందుకే బీ ఆర్ ఎస్ నిరసనలు అంటూ ఆరోపణలు చేసారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీరిస్తున్నారు అంటూ కాంగ్రెస్ శ్రేణులు మండిపడుతున్నాయి

## చేవెళ్ల ఆరోగ్య రథం ప్రారంభోత్సవం

**పరిగి**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామంలో చేవెళ్ల ఆరోగ్య రథన్ని స్థానిక ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి చేత ప్రారంభించారు ఎంపీ రంజిత్ రెడ్డి .గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజల కోసం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు ద్వారా వైద్యం అందిస్తున్నామని అన్నారు.చిన్న వైద్యం కోసం ప్రవేటు ఆసుపత్రులను ఆశ్రయించవద్దని ఎంపీ రంజిత్ రెడ్డి తెలిపారు.ప్రతి గ్రామానికి చేవెళ్ల ఆరోగ్య రథం వెళ్తుందని అన్నారు.ఆరోగ్య రథం ద్వారా తమ ఆరోగ్యాలను పరిక్షించుకోవచ్చని స్థానిక ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తెలిపారు. ప్రజలకు సరైన వైద్యం అందించాలని డాక్టర్లు కు ఎంపీ రంజిత్ రెడ్డి సూచించారు.పరిక్షలు చేయించుకోండి అవసరమైన వారికి ఆపరేషన్లు కూడా చేయిస్తాం ఆరోగ్యం పై భయం వద్దని అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవాలి అందరికీ అందుబాటులో ఉంటా ప్రతి ఒక్కరికి స్పందిస్తా ఎంపీ రంజిత్ రెడ్డి తెలిపారు.

## సిఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

**చొప్పదండి**

ఉచిత విద్యుత్ పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలను వక్రీకరిస్తూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలకు నిరసనగా టిపీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ జిల్లా గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గంగాధర మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురమల్ల మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాముడి రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మండల యువ నాయకులు వొడ్నాల యగ్నేష్, ఉపాధ్యక్షులు తోట కరుణాకర్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి రుద్ర మల్లేశం, దోమకొండ మహేష్,దూలం లక్ష్మీరాజం, ముచ్చె శంకర్, పెద్దోళ్ల రాజేశం, పుల్కం నరసయ్య, కముటం శ్రీనివాస్, వొడ్నాల వంశీ, ఆముదాల రోహిత్ రెడ్డి, తూం వినయ్, శివ, చరణ్ రావు, మంచాల రవి, కుమారస్వామి, వెంకటేష్, హైమద్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ అందోళన

**విశాఖపట్నం**

జగన్మోహన్రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అనకాపల్లిలో ఆందోళనకు దిగింది.ఈ కార్యక్రమంలో వందలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. పలువురు మహిళలు నల్ల చీరలు ధరించి తమ నిరసన తెలియజేశారు.

# పైన ఫర్నిచర్...లోపల లిక్కర్

**విశాఖపట్టణం, జులై 12 :**

త ఫర్నిచర్ కొనుగోలు కోసం వెళితే.. అక్కడ మద్యం దొరుకుతుందని మీకు తెలుసా..?! అది కూడా డిఫెన్స్ లిక్కర్ అయితే ఎలా ఉంటుంది..?! ఎస్.. కొందరి అవసరాలను ఆసరాగా చేసుకున్న విశాఖలో ఓ పాత ఫర్నిచర్ వ్యాపారి.. ఏకంగా డిఫెన్స్ లిక్కర్ లీగల్ బిజినెస్ స్టార్ట్ చేసేసాడు. ఒకటికి మూడు ఇంతలు రేటు వేసుకుంటూ అమ్ముకుంటూ రెండు చేతుల సంపాదిస్తున్నాడు. ఎట్టకేలకు పాపం పండడంతో అడ్డంగా బుక్కయ్యాడు.వాడో పాత ఫర్నిచర్ వ్యాపారి..! బదిలీపై వెళ్లిన నేవీ ఉద్యోగుల నుంచి ఫర్నిచర్ కొనుగోలు చేసి అమ్ముతూ ఉంటాడు. పేరుకే పాత ఫర్నిచర్ వ్యాపారం.. కానీ డిఫెన్స్ లిక్కర్ దందాకు కూడా పేరపడ్డాడు. ఫర్నిచర్ అమ్మగా.. వచ్చే డబ్బులకు బదులు కొంతమంది నుంచి డిఫెన్స్ మద్యం తీసుకోవడం వాడి నైజం. వాటిని మూడు వంతులు అధిక ధరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నాడు. ఎట్టకెలకు వాడి పాపం పండింది.విశాఖ జింక్ గేటు సమీపంలో హిమాచల్ నగర్ అనే ఒక ప్రాంతం ఉంది. అక్కడ పరంకుశం నళినీకాంత్ అంటే పేరు మోసిన వ్యాపారి. గత కొన్ని ఏళ్లుగా.. బాలాజీ ఓల్డ్ ఫర్నిచర్ షాప్ పేరుతో వ్యాపారం చేస్తున్నాడు. పారిశ్రామిక ప్రాంతం ఆపై నేవీ ఉద్యోగులు అధికంగా ఉండే ప్రాంతం కావడంతో అక్కడ వాడు బిజినెస్ మూడు పూలు ఆరు కాయలుగా సాగిపోతుంది. ఎవరైనా నేవీ ఉద్యోగులు బదిలీపై వెళ్తే.. వాళ్ల నుంచి పాత సామాన్లను తక్కువ ధరకే కొంటుంటాడు నలినీ కాంత్. బదిలీపై వెళ్లే నేవీ ఉద్యోగులు వాళ్లతో పాటు సామాన్లను తీసుకువెళ్లలేక నలినీకాంత్ షాపులో అమ్మేస్తూ ఉంటారు. ఫ్రిజ్లు బీరువాలు మంచాలు ఏసీలు ఇలా ? వస్తువులన్నీ కొనేస్తుంటాడు ఈ నళినీకాంత్. అవసరమైన వారికి వాటిని అమ్ముతుంటాడు.అయితే.. పాత ఫర్నిచర్, సామాన్లు అమ్మకంలోనూ ప్రత్యేకంగా దృష్టి పెట్టాడు. బదిలీపై వచ్చే ఉద్యోగులను టార్గెట్ చేస్తూ అమ్మేందుకు ప్రయత్నిస్తుంటాడు. వాళ్లనే ఎందుకు టార్గెట్ చేస్తాడు అంటే.. అందులో రెండు విధాల ప్రయోజనాలు ఉన్నాయి. మళ్లీ వాళ్లు బదిలీపై వెళ్తే ఆ సామాన్లను నలినీకాంత్ కే అమ్మేస్తారు. తిరిగి ఎవరైనా బదిలీపై వచ్చినట్టుగా అయితే అటువంటి సామాన్లను వాళ్లకు అమ్మి సొమ్ము చేసుకుంటాడు.ఫర్నిచర్ డిఫెన్స్ ఉద్యోగులను టార్గెట్ చేసుకొని అమ్మిన తర్వాత వాళ్ల నుంచి నేరుగా నగదు తీసుకున్నందుకు ఇష్టపడడు. సార్.. అవకాశం ఉంటే లిక్కర్ బాటిల్స్ ఇప్పించండి. అవకాశం ఉన్నంతవరకు లిక్కర్ బాటిల్ తెచ్చి మిగిలిన వాటిని కాష్ ఇచ్చేస్తే సరిపోతుంది అని ఆఫర్ చేస్తాడు. దీంతో ఫర్నిచర్ కొనుగోలు చేసిన కస్టమర్లు? నలినీకాంత్ కోరిక మేరకు డిఫెన్స్ మద్యం బాటిల్లను ఇస్తూ ఉంటారు. ఇలా తీసుకున్న మద్యం బాటిళ్లను కూడగట్టి.. వాటిని అవసరమైన వారికి అమ్మేస్తుంటాడు. ఒక్కో బాటిల్ ను 500 రూపాయలకు కొనుగోలు చేస దాన్ని 1500 రూపాయల చొప్పున డిమాండ్ ను బట్టి ధర పెట్టి అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు.పాత ఫర్నిచర్ షాప్ మాటున నళినీకాంత్ డిఫెన్స్ లిక్కర్ దందా? మూడు పెగ్గులు ఆరు బాటిల్స్ గా సాగిపోతుంది. ఈ మధ్యకాలంలో అక్కడకు ఫర్నిచర్ కొనుగోలు చేసేందుకు వచ్చిన వారి కంటే? డిఫెన్స్ మద్యం కోసం వచ్చిన వాళ్ళ సంఖ్య ఎక్కువైంది. దీంతో సమాచారం అందుకున్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు.. బాలాజీ ఓల్డ్ ఫర్నిచర్ షాప్ లో తనిఖీలు చేశారు. దీంతో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 203 డిఫెన్స్ మద్యం బాటిల్ లో చూసి అవాక్కయ్యారు అధికారులు. ఎందుకంటే ఒకటి అరా డిఫెన్స్ బాటిల్లే తప్ప గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో డిఫెన్స్ మద్యం బాటిల్స్ ను ఎప్పుడూ గుర్తించలేదు అధికారులు. పట్టుబడిన మద్యం బాటిలలో 20 వేరువేరు రకాల బ్రాండ్లు కూడా ఉన్నాయి. పట్టుబడిన మద్యం విలువ మూడు లక్షల వరకు ఉంటుందని అంచనా.ఇక నలిని కాంత్ పై ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం.. అధిక మొత్తంలో మద్యం బాటిల్ లో స్టాక్ పెట్టడంతో పాటు, డిఫెన్స్ మద్యాన్ని అక్రమంగా అమ్మకాలు చేస్తున్నందుకు కేసు పెట్టి అరెస్టు చేశామన్నారు ఎస్ఈ. ఇది ఈ పాత ఫర్నిచర్ సేల్ మాటున సాగిన డిఫెన్స్ లిక్కర్ దందా. గత కొంతకాలంగా గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగిపోయిన? ఇప్పుడు అడ్డంగా బుక్ అయిన నళినికాంత్ కటకటాల వెనక్కు వెళ్ళాడు.

# అక్రమ సంభందానికి అడ్డు వస్తున్నాడని కొడుకునే మట్టుబెట్టిన తల్లి

**యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కొడుకుకు తల్లి, ఆమె ప్రియుడు గడ్డి మందు తాగించి చంపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

నిమ్మల నాగరాజు, స్వప్న దంపతులు. రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో నాగరాజు చనిపోయాడు. వారికి ఇద్దరు కొడుకులు మొదటి కొడుకు శివ. రెండో కొడుకు కిట్టు. కొన్ని రోజులుగా స్వప్న వేరే అతనితో అక్రమ సంబంధం పెట్టుకుంది. అతను తరచూ ఇంటికి వచ్చి వెళుతుండడంతో పిల్లలకు అనుమానం వచ్చి తల్లిని నిలదీశారు. నెలలో ఐదు రోజులు అతను ఇంటికి వచ్చి వెళుతూ ఉంటాడు. ఆ ఐదు రోజులు స్వప్న పిల్లలను బయటకు పంపించడం కానీ వేరే చోట ఉంచడం కానీ చేస్తుండడంతో పిల్లలు తల్లిని నిలదీశారు.



అక్రమ సంబంధానికి అడ్డుగా రావడమే కాకుండా అది గమనించాడని తల్లీ, ప్రియుడు పెద్ద కొడుకు శివ ను కొట్టి గడ్డి మందు పురుగుల మందు తాగించారు. శివ స్పృహ తప్పాక భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రెండు రోజుల క్రితం తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు హైదరాబాద్ గాంధీకి పంపించడం జరిగింది. చికిత్స పొందుతూ శివ మృతి చెందాడు. గ్రామానికి చెందిన ఇరుగుపొరుగువారు స్వప్నకు ఫోన్ చేసి ఎక్కడికి వెళ్లారు అని అడిగితే చుట్టాల ఇంటికి వెళ్ళామని చెప్పింది. నా కొడుకు ఈ పరిస్థితుల్లో ఉన్నాడని గ్రామస్తులకు చెప్పలేదు. కానీ డబ్బు అవసరమయ్యే నిమిత్తంలో ఒకరి ద్వారా ఈ సమాచారం గ్రామంలో తెలిసింది. గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. ఫిర్యాదు చేయమంటే స్వప్న నిరాకరించిందని సమాచారం. .

# వైభవంగా అలిపిరి మెట్ల వద్ద మెట్లోత్సవం ప్రారంభం



**తిరుపతి జులై 12**

కలియుగ శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి మహనీయులు పయనించిన బాటలో తిరుమలకు చేరుకుంటే మోక్షం లభిస్తుందన్న నమ్మకంతో తిరుపతి అలిపిరి మెట్ల వద్ద నిర్వహించే మెట్లోత్సవాన్ని బుధవారం వైభవంగా ప్రారంభించారు. దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్వంలో ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, శ్రీనివాసులు కలిసి మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పూర్వం పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, కృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టీటీడీ మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు.ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు తమ ప్రాంతాలకు వెళ్లి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణ ఇస్తారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి 3,500 మందికిపైగా భజనమండళ్ల సభ్యులు భజనలు చేసుకుంటూ తిరుమలకు చేరుకున్నారు.

### మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలం

పూర్వం నుండి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచివెళ్లి స్వామివారి కృపకుపాత్రులయ్యారనిటీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు చెప్పారు. ఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు. దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్వంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం బుధవారం తెల్లవారుజామున అలిపిరి పాదాలమండపం వద్ద వైభవంగా జరిగింది. ముందుగా దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, శ్రీనివాసులు కలిసి మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పూర్వం శ్రీపురందరదాసులు, శ్రీ వ్యాసరాజయతీశ్వరులు, శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టీటీడీ మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు.

ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ, వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భజన మండళ్ల సభ్యులు సాంప్రదాయ భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహిస్తున్నట్టు చెప్పారు. భజన మండళ్ల సభ్యులకు టీటీడీ మూడో సత్రం ప్రాంగణంలో ధార్మిక శిక్షణ, దాస సాహిత్యంలో సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించినట్టు వివరించారు. ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు తమ ప్రాంతాలకు వెళ్లి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణ ఇస్తారని తెలియజేశారు.



# టీఎస్ పీఎస్సీలో మరో ట్విస్ట్...

**గహైదరాబాద్, జులై 12 :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజీ కేసు వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. దాదాపు నాలుగు నెలలుగా జరుగుతున్న ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతూనే ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ఇప్పటి వరకు నమోదైన అరెస్టులు 78కి చేరాయి. గడచిన రెండు రోజుల్లోనే 21 మందిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఇంకా ఈ కేసులో కనీసం 150 మంది వరకూ అరెస్ట్ అవుతారని భావిస్తున్నారు. పేపర్ లీక్ వ్యవహారం నిందితుల తల్లిదండ్రుల మెడకూ చుట్టుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రశ్నపత్రాల కోసం డబ్బు చెల్లించిన అనేక మంది, ఆ డబ్బు తమ తల్లిదండ్రుల నుంచే తెచ్చుకున్నారు. అంటే ప్రశ్నపత్రాల లీకేజీ కేసు గురించి చాలామంది తల్లిదండ్రులకు ముందే తెలిసి ఉంటుంది. నేరం గురించి తెలిసీ చెప్పకపోవడం తప్పు కాబట్టి వారిని కూడా ఈ కేసులో జోడించే అవకాశం ఉంది. అయితే వీరిని సాక్షులుగానే పరిగణించాలని భావిస్తున్నారు. దీనికి సంబంధించి సిట్ అధికారులు న్యాయపరమైన కసరత్తు చేస్తున్నారు. చాలామంది అభ్యర్థులు రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేశారు. ఓ అభ్యర్థి అయితే ఏకంగా ఏఈ ప్రశ్నపత్రానికి రూ.30 లక్షలు చెల్లించాడు. కేవలం ఏఈ ప్రశ్నపత్రం అమ్మడం ద్వారానే ఓ దళారీ రూ.2.5 కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇలా అనేక మంది పెద్దమొత్తంలో డబ్బు చెల్లించి ప్రశ్నపత్రాలు పొందారు. ఈ పరీక్షలు రాసిన వారిలో ఒకర్దిదరు మినహా మిగతావారంతా నిరుద్యోగులే, తల్లిదండ్రులపై ఆధారపడిన వారే ఉంటారు. కాబట్టి ప్రశ్నపత్రం లీకేజీ కేసులో తల్లిదండ్రులను సాక్షులుగా చేర్చాలని పోలీసులు భావిస్తున్నారు. ఒకవేళ చేర్చకపోతే న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉంది. న్యాయవిచారణ మొదలైనప్పుడు ప్రశ్నపత్రాలు కొనుగోలు చేసేందుకు అంత పెద్దమొత్తంలో డబ్బు ఎలా వచ్చింది? అని న్యాయస్థానం అడిగితే సమాధానం చెప్పాలి. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రం లీకేజీలో కొందరు తల్లిదండ్రులను సాక్షులుగా చేర్చాలని భావిస్తున్నారు.

# ఐదు రోజులు వానలే..వానలు

**హైదరాబాద్, జులై 12 :**

తెలంగాణలో రానున్న 5 రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం కారణంగా 5 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణలో జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని అధికారులు తెలిపారు.ఇక హైదరాబాద్లో ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కరిసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. అలాగే తెంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల్, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ను జారీ చేశారు.ఇదిలా ఉంటే భారీ వర్షాల కారణంగా ఉత్తర భారత దేశం అతలాకుతలమవుతోంది. భారీ వరదాల కారణంగా యమునా నది ఉగ్రరూపం దాల్చింది, ఢిల్లీలో యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. ప్రమాదకర స్థాయి దాటి ప్రవహిస్తున్న యమునా నది. పాత రైల్వే బ్రిడ్జ్ పై వాహన రాకపోకలపై ఆంక్షలు విధించారు. వర్షాల నేపథ్యంలో పలు రైళ్లు రద్దు మరికొన్ని దారిమళ్లించారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు ఉత్తరాది రాష్ట్రాల్లో 43 మంది మృతి చెందారు.

# ఆగస్టు 15 నాటికి సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం పూర్తి

**జయశంకర్ భూపాలపల్లి, జులై 12**

జిల్లాలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవనం ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత ఆర్డబీ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్థానికంగా నిర్మాణం అవుతున్న సమీకృత కలెక్టరేట్ చివరి దశ నిర్మాణ పనులను, 100 పడకల ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయకుల గది భవనాలను కలెక్టర్ పరిశీలించారు. సమీకృత కలెక్టరేట్ ఆశాంతం పరిశీలించిన కలెక్టర్, 15 ఎకరాలలో 59 కోట్ల 45 లక్షల వేముతో ప్రభుత్వం సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం చేపట్టిందని, నిధులకు సమస్యలు లేనందున పనులలో వేగం పెంచాలని, అవసరమైన మేర అదనపు కార్మికులను ఏర్పాటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆగస్టు వరకు పనులు పూర్తి చేస్తే ఆగస్టు చివరి వారంలో సీఎం కేసీఆర్ సమయం తీసుకుని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల పై ప్రతి రోజు రివ్యూ నిర్వహించాలని,



క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం వంద పడకల ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న రోగుల సహాయకుల వేచి చూసేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న గది నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత వైద్యాధికారులకు ఆదేశించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ను సందర్శించి సెంటర్లో నిర్వహిస్తున్న వివిధ వైద్య పరీక్షల ల వివరాలను సిబ్బంది నుండి రిజిస్టర్లు పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఇతర డయాగ్నెట్రిక్ సెంటర్లలోని పరీక్షల సంఖ్యను భూపాలపల్లి లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షల సంఖ్యను ర్యాంకింగ్ ఏ విధంగా ఉన్నది వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సకాలంలో నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.టీ డయాగ్నస్టిక్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అవసరమైన ప్రజలకు పరీక్ష నమూనాలు తీసుకోని ఫలితాలు అందించి ప్రజలకు నిరంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. ఆర్.డబి. రమేష్, డి.ఎం.హెచ్.ఓ. డా. శ్రీరామ్, గుత్తేదారులు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి సుందరం ఫౌండేషన్ అండ

**కమాన్ పూర్**

చదువుల తల్లికి చదువుకునేందుకు ఆర్థిక సోమత లేకపోవడంతో బాసరకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది దీంతో విషయం ఉపాధ్యాయులచే తెలుసుకున్న, కమాన్ పూర్ ఎంపీటీసీ 2 సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి నేనున్నానంటూ ఆర్థిక సహాయం అందించి బాసరకు పంపించారు. కమాన్ పూర్ మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన అరికెళ్ళ అంజలి కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి బాసర ఐఐటీలో సీట్ సంపాదించుకుంది. కాలేజీలో చేరడానికి చివరి



రోజు అవడం కారణంగా, సుందరం ఫౌండేషన్ సంస్థ సహాయంతో టీచర్స్, సుధాకర్ మరియు రమేష్ ఉపాధ్యాయుల సహకారంతో అంజలిని బాసర ఐఐటీ కాలేజీలో చేరడానికి బుధవారం తన తల్లితో బయలుదేరింది. తన చదువుకు ఆర్థిక సహాయం అందించిన ఎంపీటీసీ కి అంజలి తల్లిదండ్రులు అంజలి ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ఐక్యత ఎండమావేనా

**హైదరాబాద్, జూలై 12 :**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇటీవలి కాలంలో ఐక్యత కనిపించిందన్న అభిప్రాయం వినిపించింది. కానీ అలాంటిదేమీ లేదని తాజా పరిణామాలతో స్పష్టమవుతోంది. రేవంత్ ను టార్గెట్ చేసుకునే అవకాశం వస్తే సీనియర్లు.. పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా తగ్గరని మరోసారి తేలిపోయిందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనికి కారణం.. ఉచిత విద్యుత్ విషయంలో అమెరికాలో రేవంత్ రెడ్డి చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు. ఈ వ్యాఖ్యల్ని బీఆర్ఎస్ ట్విస్ట్ చేసి ఆందోళనలు చేస్తే.. వాటిని గట్టిగా ఖండించకోవాల్సిన కాంగ్రెస్ రెండుగా విడిపోయింది. రేవంత్ ను ఇరికించేలా కొంతమంది మాట్లాడితే.. మరికొందరు.. బీఆర్ఎస్ పై మండిపడ్డారు. అమెరికాలోని తానా సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అక్కడి వారితో మట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ రంగంపై చర్చ జరిగింది. కేసీఆర్ ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నారన్న టాపిక్ పై రేవంత్ రెడ్డి తన అభిప్రాయం చెప్పారు. కేవలం కమిషన్ల కోసం ఇలా చేస్తున్నారని.. ఇరవై నాలుగు గంటలూ నీటి కోసం మోటార్లు ఆడించుకోరని.. మూడు ఎకరాలు ఉన్న రైతు మూడు గంటల పాటు మోటర్ వేసుకుంటే.. పొలానికి నీళ్లు సరిపోతాయన్నారు. అయినా విద్యుత్ సంస్థల నుంచి వచ్చే కమిషన్ల కోసం కేసీఆర్ ఇరవై నాలుగు గంటల విద్యుత్ ఇస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి అన్నమాటలు తెలంగాణలో.. రైతులకు మూడు గంటల ఉచిత విద్యుత్ చాలన్నట్లుగా ప్రచారం జరిగిపోయింది. ఇలాంటి చాన్స్ వస్తే బీఆర్ఎస్ ఎందుకు ఊరుకుకంటుంది... ధర్నాలు చేసేసింది. నిజానికి ఇలాంటి సందర్భం వస్తే.. ఏ రాజకీయ పార్టీ అయినా రేవంత్ తప్పుగా మాట్లాడారని అంగీకరించకూడదు. అలా జరిగితే పార్టీకే నష్టం జరుగుతుంది. వక్రీకరించారనో..మరొకటనో అధికార పార్టీపై ఎదురుదాడి చేయాలి. కానీ తెలంగాణ కాంగ్రెస్ లో రేవంత్ ను ఇరికించే చాన్స్ వచ్చిందన్నట్లుగా సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. రేవంత్ వివరణ ఇవ్వాలని అన్నారు. అయితే రేవంత్ ఉద్దేశం ఉచిత విద్యుత్ ను తగ్గించడం కానీ.. మరొకటి కాదని ఆయన బలంగా చెప్పలేదు. దీంతో బీఆర్ఎస్ నేతలకు మరింత ఊపు తెచ్చినట్లయింది. భట్టి విక్రమార్క కూడా అలాగే స్పందించారు. దీంతో సీనియర్లు..ఈ వివాదంతో కాంగ్రెస్ కు నష్టం జరుగుతుందనే అంశం కన్నా.. రేవంత్ ను కార్నర్ చేయడానికి వచ్చిన అవకాశంగా వినియోగించుకున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. మరో వైపు రేవంత్ రెడ్డి అమెరికాలో మాట్లాడిన మాటలను వక్రీకరిస్తున్నారని.. పోటీ ధర్నాలకు కాంగ్రెస్ లోని ఇతర నేతలు పిలుపునిచ్చారు. పార్టీ అధికారిక స్పందనగా ఈ నేతలు.. గాంధీ భవన్ లో ఈ ప్రకటన చేశారు. మధుయాష్కీ , మల్లు రవి లాంటి సీనియర్ నేతలు ఈ పిలుపునచ్చారు. రేవంత్ రెడ్డి కూడా జరిగిన నష్టాన్ని పూడ్చడానికి సబ్ స్టేషన్ల ముందు కరెంట్ ఇవ్వడం లేదని.. ఇరవై నాలుగు గంటల కరెంట్ పేరుతో మోసం చేస్తున్నారని నిరసనలకు పిలుపునిచ్చారు. ఇది కాస్త డామేజ్ కంట్రోల్ కు పనికి వస్తున్నా..సీనియర్ల తీరు మాత్రం.. మరోసారి చర్చనీయాంశమయింది. కాంగ్రెస్ కు కష్టం వస్తే ..దాన్ని ఎదుర్కోవడం కన్నా..రేవంత్ ను దెబ్బ తీయడానికే సీనియర్లు ప్రాధాన్యం ఇస్తారన్న అంశం హైలెట్ కావడంతో.. కాంగ్రెస్ లో మరోసారి విబేధాలు భగ్గుమనే పరిస్థితి ఏర్పడింది.

# లింగాల మండలం కరెంట్ సబ్ స్టేషన్ ముందు నిరసన

**నాగర్ కర్నూల్,**

లింగాల మండలం కరెంట్ సబ్ స్టేషన్ ముందు కెసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.మండల పార్టీ అధ్యక్షుడు కొత్త నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ.కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చే మాట వట్టి బూటకం అని,రైతులకు కేవలం 10 గంటలు లేదా 12 గంటలు కరెంటు ఇస్తూ ప్రైవేటు విద్యుత్ సంస్థల నుంచి అత్యధిక ధరలకు కరెంటు కొనుగోలు చేస్తూ, రైతు పేరు చెప్పి ప్రైవేటు సంస్థల నుంచి కమీషన్లు కాజేస్తూ రైతుల్ని మోసం చేస్తున్నటువంటి కెసిఆర్ బండారాన్ని రేవంత్ రెడ్డి బయట పెడితే జీర్ణించుకోలేని కెసిఆర్ రేవంత్ రెడ్డి మాటలు వక్రీకరించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తును ఎత్తు వేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.రైతులకు 9 గంటల ఉచిత కరెంటు పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ నేనని, దేశవ్యాప్తంగా రైతులకు 70 వేల కోట్లు ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు 12 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ.రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా, దళిత బంధు అందరికీ ఇవ్వకుండా, ఇళ్ల నిర్మాణానికి మూడు లక్షల ఆర్థిక సాయం చేయకుండా, బీసీలకు లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి ఆశపెట్టి ఇంతవరకు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి 3016 పంచకుండా, ఒకటో తారీకు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా, విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో పెన్షన్లు ఇవ్వకుండా, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా ,ప్రజలందరినీ మోసం చేస్తూ,పాలించటం చేతగాక కాంగ్రెస్ పార్టీపై రేవంత్ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్ని పక్కదారి పట్టించే టిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నమండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ ,పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎంపీటీసీ మంగమ్మ లింగాస్వామి,ధారారం మాజీ సర్పంచ్ శ్రీశైలం ,జినగపల్లి మాజీ సర్పంచ్ నిరంజన్, వెంకటయ్య గౌడ్ , రాయవరం సుబ్బారెడ్డి నరసింహారెడ్డి, వడ్ల నిరంజన్, కొత్తకుంటపల్లి వెంకట్ స్వామి ,జైపాల్ రెడ్డి, చిన్నా ,నిరంజన్, మగ్దంపూర్ తులసిరాం, కృష్ణ ,సురాపూర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ మా కాంగ్రెస్ తెచ్చిన పథకం

**రేవంత్ రెడ్డి మాటలను బీఆర్ఎస్ వక్రీకరిస్తుంది**

**టీపిసిసి సభ్యులు నాగా సీతారాములు**

**కొత్తగూడెం**



అమెరికాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే క్రమంలో ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించారని టీపిసిసి సభ్యులు అధికార పార్టీ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ పేటెంట్ హక్కు కాంగ్రెస్ కే ఉందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై మాట్లాడారనీ, కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్ ప్రారంభించిన విషయం బీఆర్ఎస్ నాయకులకు గుర్తు లేకపోవడం హాస్యాస్పదమన్నారు. వైస్సార్ ఉచిత విద్యుత్ కోసం పోరాటం చేస్తుంటే కేసీఆర్ చంద్రబాబు ఇద్దరు వ్యతిరేకించారని గుర్తు చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ కు కట్టుబడి ఉందన్నారు. రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు పని చేస్తామన్నారు. రైతులను తప్పు దోవ పట్టించడానికే కేసీఆర్, కేటీఆర్ ఇలాంటి తప్పుడు ఆరోపణలతో తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపూడి రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, ఓబీసీ జిల్లా సెక్రటరీ బాలు భద్రరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రాంచందర్, ఉడుముల శ్రీనివాసరెడ్డి, చిమట నాగేశ్వరావు, తిరుపతిరావు, నరసింహారావు, శ్రీనివాసరావు, రమేష్, మాన్ సింగ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ బానోత్ కోటేష్, తేజావత్. శ్రీనివాస్, సాయి, ఉపేందర్, పెరుగు వీరబాబు, శ్రీకాంత్, సంతోష్, మహేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్యకు కేటీఆర్ వార్నింగ్

**వరంగల్, జూలై 12 :**




స్టేషన్ ఘన్ పూర్ వివాదం ప్రగతి భవన్ కు చేరింది. ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మధ్య గల కొన్ని రోజులుగా మాటల యుద్ధం కొనసాగుతోంది. గత రెండ్రోజులు ఈ వివాదం మరింత ముదిరి వ్యక్తిగత విమర్శలతో పాటు సవాళ్ల వరకూ వచ్చింది. వీరిద్దరి తీరుపై బీఆర్ఎస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. ఎమ్మెల్యే రాజయ్య బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తో మంగళవారం ప్రగతి భవన్ లో భేటీ అయ్యారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరిపై చేసిన వ్యాఖ్యలపై రాజయ్యను మంత్రి కేటీఆర్ వివరణ కోరినట్లు తెలుస్తోంది. కేటీఆర్... రాజయ్యకు క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంకోసారి ఇలా ప్రవర్తించవద్దని వారించినట్లు తెలుస్తోంది. పార్టీ లైన్ దాటి మాట్లాడవద్దని సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. ఇకపై ఎవరైనా అధిష్ఠానం మాట ధిక్కరిస్తే సహించేది లేదని హెచ్చరించినట్లు తెలుస్తోంది.ఎన్నికల సమయం దగ్గర పడుతోందని, ఇకపై ఇద్దరూ కలిసి పనిచేయాలని రాజయ్యతో మంత్రి కేటీఆర్ అన్నట్లు తెలుస్తోంది. మీ ఇద్దరి వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని, ఈ వివాదం ఇంతటితో ముగించాలన్నారు. ఇద్దరు కలిసి పనిచేయాలని, లేకుంటే తీవ్రపరిణామాలు ఉంటాయని మంత్రి కేటీఆర్ రాజయ్యను హెచ్చరించినట్లు సమాచారం. కడియం శ్రీహరిని కూడా ప్రగతి భవన్ కు పిలిచే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి.బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మధ్య వివాదం మరింత ముదిరింది. కడియం శ్రీహరిపై రాజయ్య అవినీతి ఆరోపణలతో పాటు వ్యక్తిగత విమర్శలు చేశారు. కడియం శ్రీహరి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారని, కడియం కూతురు కావ్య కూడా కాంగ్రెస్ చేరుతున్నట్లు తనవద్ద ఆధారాలున్నాయని రాజయ్య అన్నారు. వారిద్దరూ కాంగ్రెస్ టికెట్లు అడిగారని, త్వరలోనే ఆధారాలు బయటపెడతానని రాజయ్య అన్నారు. కడియం శ్రీహరి తల్లి కులంపై రాజయ్య విమర్శలు చేశారు. కడియం పద్మశాలీ కులానికి చెందిన వాడని, అక్రమంగా రిజర్వేషన్లు అక్రమంగా పొందుతున్నారన్నారు. కడియం మంత్రిగా ఉన్నప్పుడు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.వ్యాఖ్యలపై కడియం మండిపడ్డారు. రాజయ్య వైద్యుడే అయినా సభ్యత లేకుండా మాట్లాడుతున్నారన్నారు. తన తల్లి కులం, తన కులం గురించి మాట్లాడడం దారుణమన్నారు. పిల్లలకు తండ్రి కులమే వస్తుందని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. తల్లి మాత్రమే సత్యం, తండ్రి అపోహ అని రాజయ్య దారుణంగా మాట్లాడారని, ఈ వ్యాఖ్యలకు ఆయన ముక్కు నేలకు రాసి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాజయ్య నియోజకవర్గంలో అవినీతికి పాల్పడ్డారని, దళిత బంధులో కమీషన్లు దండుకున్నారని విమర్శించారు. ఇద్దరు నేతలు బహిరంగంగా తిట్లదండకం మొదలెట్టడంతో అధిష్ఠానం సీరియస్ అయ్యింది. రాజయ్యను ప్రగతి భవన్ కు పిలిచి క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది.

# రామచంద్రపురం వైసీపీలో ముసలం

**ఎంపీ బోస్ తనయుడు సూర్యప్రకాష్ త్వరలో రాజకీయ అరంగేట్రం**

**మంత్రి వేణుకు టిక్కెట్ ఇస్తే ఇండిపెండెంట్‌గా బరిలోకి బోస్?**

**అమలాపురం జూలై 12**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య ముసలం మొదలైంది. నియోజకవర్గాల్లో వారి మధ్య అంతర్గతంగా ఉన్న విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో వైసీపీ నేతలకు పెద్దన్న పాత్ర పోషించే రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ తన కుమారుడి రాజకీయ అరంగేట్రం కోసం ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. ఆయన ఉమ్మడి జిల్లాలో వివిధ సామాజికవర్గాలకు చెందిన కీలక నేతలను కలిసి ఇప్పటికే తన మనోగతాన్ని వినిపించినట్టు విశ్వసనీయ సమాచారం. తన ద్వితీయ కుమారుడు సూర్యప్రకాష్‌కు రామచంద్రపురం అసెంబ్లీ టిక్కెట్టు ఇవ్వాలనే డిమాండుతో బోస్ పార్టీకి తలబొప్పి కట్టించే రీతిలో వ్యూహరచన చేస్తున్నారు. మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రాతినిథ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో ఆయన్నే అధిష్ఠానం తిరిగి అభ్యర్థిగా ప్రకటించనుండడంతో బోస్ తన రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. వేణుకు టిక్కెట్ ఇస్తే ఆయనపై స్వయంగా బోసే తిరుగుబాటు అభ్యర్థిగా బరిలోకి దిగుతారనే ప్రచారం కూడా జోరందుకుంది. కాగా ఉమ్మడి జిల్లా వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లుగా ఎంపీ బోస్, మరో ఎంపీ మిథున్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.రానున్న ఎన్నికల నేపథ్యంలో నాలుగేళ్లు దాటిన తర్వాత పాత్రికేయులతో ఆత్మీయ సమావేశం పేరిట కాకి నాడ, అమలాపురంల్లో ఆదివారం ఏర్పాటు చేసిన సమా వేశాలకు సుభాష్‌చంద్రబోస్ హాజరు కాలేదు. దాంతో ఆ పార్టీ కీలక నేతల్లో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. దీనంతటికీ శనివారం రామ చంద్రపురం పట్టణంలోని ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ క్యాంపు కార్యాలయం వద్ద చోటుచేసుకున్న పరిణామాలే కారణంగా భావిస్తున్నారు. వైఎస్ జయంతి వేడుకల్లో భాగంగా క్యాంపు కార్యాలయం వద్ద వైఎస్ చిత్రపటానికి ఎంపీ బోస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ సమయంలో వెల్ల గ్రామానికి చెందిన వైసీపీ దళిత నేత పోల్నాటి వరప్రసాద్ చేసిన ప్రకటనే ఈ వివాదానికి కారణమైంది.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపీ బోస్ రెండో కుమారుడైన సూర్యప్రకాష్ రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగనున్నారని బోస్ సమక్షంలోనే ప్రకటించారు. శ్రావణ మాసంలో ఓ మంచి ముహూర్తాన సూర్యప్రకాష్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దింపి గ్రామగ్రామాన ప్రచారం చేసుకుని ఆయన్ను బలపరచడానికి వైసీపీ కేడర్ అంతా సిద్ధంగా ఉండాలని ఇచ్చిన పిలుపుతో కోనసీమ జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారింది. శెట్టిబలిజ సామాజికవర్గంలో పెద్దగా వ్యవహరించే బోస్ మంత్రి వేణు వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇద్దరూ ఒకే సామాజికవర్గానికి చెందిన వారైనప్పటికీ వారి మధ్య నెలకొన్న విభేదాలు తారస్థాయికి చేరుతున్నాయి.రాజోలు ప్రాంతానికి చెందిన వ్యక్తి ఇక్కడ స్థిరపడి రాజకీయంగా ఎదగడాన్ని బోస్ వర్గం జీర్ణించుకోలేకపోతోంది. దీంతో వీరిద్దరి మధ్య ఉన్న అగాధం రోజురోజుకూ పెరుగుతోంది. అసెంబ్లీ టిక్కెట్టు వేణుకే ఇస్తే అవసరమైతే వైసీపీని సైతం వదులుకుని స్వతంత్ర అభ్యర్థిగా ఆయనపై పోటీకి దిగేందుకు బోస్ సిద్ధంగా ఉన్నారని ఆయన మద్దతుదారులు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం, యానానికి చెందిన మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావులను బోస్ ఇప్పటికే కలిసి తన అసంతృప్తిని వారితో పంచుకున్నట్టు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని మల్లాడి కృష్ణారావును బోస్ మద్దతుదారులు కోరినట్టు సమాచారం. ఇదిలా ఉండగా ఆదివారం కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పర్యటనకు బోస్ దూరంగా ఉండడానికి గల కారణాలేమిటని ఎంపీ మిథున్‌రెడ్డిని అమలాపురంలో పాత్రికేయులు ప్రశ్నించారు. బోసే ఈ రూట్ మ్యాప్‌ను ఖరారు చేశారని, అనారోగ్య కారణాల వల్ల ఆయన హాజరు కాలేదని ఎంపీ మిథున్‌రెడ్డి వివరణ ఇచ్చారు. అంతే తప్ప ఎటువంటి అసంతృప్తులు లేవని బదులిచ్చారు. మొత్తం మీద వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటరే ఆ పార్టీకి చెందిన కీలక నేతలపై ఎదురుదాడికి దిగడం వారిద్దరి మధ్య ఉన్న విభేదాలను బహిర్గతం చేస్తున్నాయి.

# రైతులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే

**మంథని**



అనేక ఏండ్లు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏనాడు రైతు సంక్షేమం కోసం పాటుపడలేదని, రైతులను మోసం చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ అన్నారు. కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుల కరెంటు విషయంలో మాట్లాడిన తీరును నిరసిస్తూ జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మదూకర్ ఆదేశాల మేరకు మంథని అంబేద్కర్‌చౌక్‌లో నిరసన చేపట్టి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలను రైతులను మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేస్తూ అనేక ఏండ్లు అధికారంలో ఉన్నారని, ఆనాడు రైతులకు, ప్రజలకు ఏలాంటి న్యాయం చేయలేదన్నారు. ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమాన్ని కోరి 24గంటల ఉచిత కరెంటు ఇస్తుంటే దాన్ని జీర్ణించుకోలేక రేవంత్ రెడ్డి విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పాలనతో ఆనందంగా ఉంటున్న రైతులకు అన్యాయం చేసేలా రేవంత్‌రెడ్డి ఆలోచన చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులను విస్మరించడం మూలంగానే బీఆర్ఎస్‌కు అవకాశం కల్పించారని,తొమ్మిదేండ్లుగా రైతులకు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసిన రైతులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కే మద్దతు తెలుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ కుమ్ములాటల పార్టీగా పేరు తెచ్చుకుందని, అధికారం కోసం ఆరాటమే తప్ప వాళ్లకు ప్రజలు, రైతుల సంక్షేమం అవసరం లేదన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మవద్దని, రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ అని, మంథనిలో ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ గెలుస్తారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వలంటీర్లు వర్సెస్ ప్రతిపక్షాలు...


**కాకినాడ, జూలై 12 :**





ఆంధ్రప్రదేశ్‌లో వాలంటీర్ల చుట్టూ ఇప్పుడు రాజకీయ తుఫాన్ నడుస్తోంది. జనసేన చీఫ్ పవన్‌కళ్యాణ్ కామెంట్లు వర్షాల కాలంలో సెగలు పుట్టిస్తున్నాయి. రోడ్డెక్కిన వాలంటీర్లు.. పవన్‌పై కారాలు, మిరియాలు నూరుతున్నారు. అధికార, జనసేన నాయకులు మధ్య విమర్శలు, ప్రతి విమర్శలతో పొలిటికల్ వెదర్ హాట్‌గా మారిపోయింది. అయితే, దేశంలోనే తొలి సారిగా వాలంటీర్ వ్యవస్థతో జగన్ పరిపాలనా పరంగా ముందడుగు వేశారు. 2019 మే 30న అధికారంలోకి వచ్చిన ఆయన అదే ఏడాది ఆగస్టు 15న వాలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. పల్లెల్లో అయితే ప్రతి యాభై ఇళ్లకు ఒకరు, పట్టణాల్లో అయితే సుమారుగా 50 నుంచి 100 ఇళ్లకు ఒకరు చొప్పున వాలంటీర్ల నియమాకం జరిగింది. వాలంటీర్లు ఏం చేయాలో కూడా స్వయంగా జగన్ దిశానిర్దేశం చేశారు. ఇది సేవలాంటిదని, ఇది చేసు కుంటూనే వేరే ఉద్యోగాలకు ప్రయత్నించవచ్చని, సర్టిఫికెట్ ఇస్తామని, ప్రభుత్వ ఉద్యోగాల్లో వీరి సేవలకు తగిన ప్రాధాన్యత కూడా ఇస్తామని ఆరోజు జగన్ వారికి చెప్పారు. దీని తర్వాత వాలంటీర్ల ప్రాధాన్యత పరిపాలనా పరంగా బాగా పెరిగిందనే చెప్పాలి.ప్రతినెల 1 తారీఖు రాగానే, సూర్యోదయం కాకముందే.. వాలంటీర్ ప్రతి గడపవద్దకు వెళ్లి పెన్షన్ ఇవ్వడం ఏపీలో సంచలనంగా మారింది. గతంతో పోలిస్తే మార్పు స్పష్టంగా కనిపించిందని ఇక్కడ ఒప్పుకోక తప్పదు. ఆ తర్వాత పథకాలు అందించడంలోనూ, వారికి దరఖాస్తులు నింపడంలోనూ, అర్హుల ఎంపికలోనూ వాలంటీర్లు క్రూషియల్‌గా మారిపోయారు. తమ చేతిలో సెల్‌ఫోన్లతో లబ్ధిదారులకు కావాల్సిన అన్ని అవసరాలనూ ఇట్టే తీర్చే.. ఒక సైన్యంగా మారారు.రెండేళ్లపాటు ప్రపంచాన్ని ఒక సంక్షోభంలోకి నెట్టిన కరోనా కాలంలో వాలంటీర్ల సేవలు అందరి ప్రశంసలు పొందాయి. వరదలు లాంటి సమయంలోకూడా సాహసోతపేంగా పనిచేసిన వాలంటీర్లు జగన్ సర్కార్‌కు మంచిపేరే తీసుకువచ్చారు. మొత్తానికి జగన్ ప్రభుత్వానికి మైలేజీ రావడంలో వాలంటీర్ల ముఖ్యపాత్ర పోషించారు. వీరిని మరింత ప్రోత్సహించడానికి ప్రతిఏటా వారికి నగదు, మెడల్స్ కూడా ఇవ్వడం మొదలుపెట్టారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ అందించిన సేవలు చూస్తే.. రికార్డులు పెద్దగానే నమోదయ్యాయి. రూ. 2.24 లక్షల కోట్ల డబ్బును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడంలో వాలంటీర్లు క్రూషియల్ రోల్ పోషించారు.. 7.25 కోట్లకు పైగా సేవలు అందించిన రికార్డుకూడా వాలంటీర్లకే చెందుతుంది. గ్రామ సచివాలయ వేదికగా అందే 540పైగా సేవల్లో వాలంటీర్ల రోల్ చాలా పెద్దది. రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా అమలు చేస్తున్న 26 డీబీటీ స్కీంల్లో వాలంటీర్లది కీలకపాత్ర. దీని ప్రకారం.. వాలంటీర్ వ్యవస్థ పాలనా పరంగా ఎంత కీలకంగా మారిందో ఉదాహరణగా చెప్పొచ్చు.అయితే, రాజకీయాలు చూడకుండా, మతం చూడకుండా, కులం చూడకుండా, వర్గాలు చూడకూండా కేవలం అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించాలన్న జగన్ స్లోగన్‌ను తుచ తప్పక అందించడంలో వాలంటీర్లు విజయవంతం అయ్యారు. చివరకు వైయస్సార్‌సీపీకి చెందిన కేడరే వీరిపై కాస్త ఈర్ష్యను వ్యక్తంచేసిన సందర్భాలు లేకపోలేదు. తమ చేతిలో ఇంకేం లేదని, అంతా వాలంటీర్లు, గ్రామ సచివాలయాలకే వెళ్లిపోయిందన్న అభిప్రాయాన్ని ఆ పార్టీకి చెందిన నేతలు బాహాటంగా వ్యక్తంచేసిన సందర్భాలు సైతం ఉన్నాయి. అంతేకాకుండా.. ప్రతిపక్షాల నుంచి కూడా విమర్శలు వ్యక్తమైన సందర్భాలూ ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా మొత్తంగా ఉన్న సుమారు 15వేల గ్రామ, వార్డు సచివాలయాల్లో 2,62,483 మంది సేవలు అందిస్తుండగా, ఇందులో 53శాతం మంది మహిళా వాలంటీర్లే ఉన్నారు. రాజకీయనాయకుల ప్రమేయం లేకుండా.. ప్రతి ఇంటినుంచి కూడా ప్రభుత్వం తరఫున పనులను వీరంతా చక్కబెడుతున్నారు. ఇంత మహాసైన్యంలా మారిన వాలంటీర్ల వ్యవస్థపై అనతికాలంలోనే విమర్శలు మొదలయ్యాయి. మొదటగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు చేసిన కామెంట్లు కాకరేపాయి. వాలంటీర్లు వచ్చి ఎవరూ లేని సమయంలో డోర్లు కొడతారంటూ చేసిన కామెంట్‌పై వాలంటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తర్వాత క్రమం తప్పకుండా వాలంటీర్లపై ప్రతిపక్షాలు పొలిటికల్ బాణాలను సంధిస్తూనే ఉన్నారు. స్థానిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో వాలంటీర్ల ఎన్నికల వ్యవహారాలకు దూరంగా ఉండాలన్న ఈసీ ఆదేశాలు కూడా చర్చనీయాంశమయ్యాయి. సేవలు మాట అటుంచి.. రాజకీయంగా తమకు ఇబ్బంది కరంగా తయారయ్యారన్న భావన ప్రతిపక్ష పార్టీల్లో మొదలైంది. దీనిలో భాగంగానే వాలంటీర్ల వ్యవస్థపై పవన్ కామెంట్లు చేసినట్టుగా భావిస్తున్నారు.సహజంగా ఏదైనా పథకం కావాలన్నీ దానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. పేరు, ఆధార్ నంబర్, ఆదాయం, కులం తదితర, వారికున్న భూమి తదితర వివరాలను పథకం పొందేవారు చెప్పాల్సి ఉంటుంది. దీన్నే సిక్స్ పాయింట్ వెరిఫికేషన్ అంటారు. ఈ వివరాల ఆధారంగా అర్హతలు నిర్ధారిస్తారు. సహజంగా దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాని కైనా ఈ వివరాలు తీసుకోవడం సహజం. కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడా ఇలాంటి వివరాలు ఇవ్వడం సహజం. కాకపోతే వాలంటీర్లు ఈ వివరాలు తీసుకుని, వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారన్న కోణంలో ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. పవన్‌కళ్యాణ్ ఈ విమర్శల్లో మరింత ముందుకెళ్లి.. చేయరాని , చేయకూడని పనులు చేస్తున్నారంటూ ఘాటుగానే మాట్లాడటం ఇప్పుడు వివాదాస్పద మవ్వడంతోపాటు.. చర్చనీయాంశంగా మారింది.వాలంటీర్ల వివరాల సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాప్‌లను వాడతారు. ఈ డేటా అంతాకూడా భద్రంగా ఉంటుందని, పూర్తి రక్షణ ఉంటుందని అధికారులు చెప్తు?న్నారు. సాధారణంగా బ్యాంకులు, క్రెడిట్‌కార్డులు, డెబిట్‌కార్డులు, ఇన్సూరెన్స్‌లు లాంటి సర్వీసులు పొందడానికి పౌరులు ఇచ్చే సమాచారం కన్నా .. వాలంటీర్లు ఎక్కువ సమాచారాన్ని ఏమీ తీసుకోరని అధికారులు వెల్లడిస్తున్నారు. ప్రయివేటు కంపెనీలు అయితే వివిధ రకాల ప్రైవేటుఏజెన్సీల సహాయంతో డేటాను తీసుకుంటారని, అప్పుడులేని భయాందోళనలు ఇప్పుడు ఇవిధ పార్టీలు వ్యక్తంచేయడంపైనా వారు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు.ఇదే సమయంలో వైయస్సార్‌సీపీ ప్రతిపక్షాలపై దాడి పెంచింది. గత ప్రభుత్వం హయాంలో ఆధార్ డేటాను తస్కరించి.. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు చంద్రబాబు చేసిన ప్రయత్నాలనూ లేవనెత్తుతోంది. ఐటీగ్రిడ్ వ్యవహారాన్ని ప్రస్తావిస్తోంది. తమకు అలాంటి అవసరం లేదని, ప్రజల మద్దతుతో గెలుస్తామని అధికారపార్టీ అంటోంది. అయితే, ప్రతీ విషయంపై సందేహాలు వ్యక్తమవుతాయని.. వ్యవస్థపై ఇలాంటి విమర్శలు సహజమేనన్నది న్యూట్రల్ పీపుల్ నుంచి వస్తున్న వాదన. అయితే, ఎన్నికలకు మరికొన్ని నెలలే సమయం ఉండటం.. ప్రతిపక్షాలు వాలంటీర్లపై ఆరోపణలు చేయడం.. కూడా రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.ఇదిలాఉంటే.. గత చంద్రబాబు ప్రభుత్వంలో కూడా వాలంటీర్ల లాంటి వ్యవస్థను తీసుకొచ్చే ప్రయత్నాలు చేశారు. ప్రతి యాభై మందికి సేవామిత్రను తీసుకురావాలని చివర్లో ప్రయత్నించినా అది సాధ్యపడలేదు. కాని అప్పటికే ఉన్న జన్మభూమి కమిటీల పైన కూడా చాలా ఆరోపణలు వచ్చాయి. ఒక పార్టీవారికే ఇస్తున్నారని, భారీగా లంచాలు తీసుకున్నారన్న అపవాదు గత ప్రభుత్వానికి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటి వాలంటీర్ వ్యవస్థకూడా అవినీతి లాంటి ఆరోపణలు ఎదుర్కోకపోయినా.. కట్టడిచేస్తున్నారన్న విమర్శను ఎదుర్కొంటోంది

## పలుచోట్ల కాంగ్రెస్ నిరసనలు



**హైదరాబాద్**

తెలంగాణలో పలు జిల్లాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నిరసనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న వ్యతిరేక ప్రచారానికి ఖండిస్తూ నిరసన చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ రింగ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. పార్టీ నేతల ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనలో గమ్మత్తు జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా ఒక్కసారిగా బిఆర్ఎస్ కార్యకర్తలు ఎంట్రి ఇచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలకు బిఆర్ఎస్ కండువా కప్పి జై తెలంగాణ అంటూ బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి నినాదాలు చేసారు. ఇరు పార్టీల కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు.

## రెండు లారీల ఢీ

**జహీరాబాద్**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శివారులోని జాతీయ రహదారి 65 పై రోడ్డు ప్రమాదం జరిగింది. కర్ణాటక వెళ్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీ కొట్టింది. దాంతో వెనక లారీ క్యాబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు, పోలీసులు క్యాబిన్ నుంచి అతి కష్టం మీద డ్రైవర్ ను బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు.

## రైతాంగంపై మీకెందుకంత అక్కసు ?

**హైదరాబాద్**

తెలంగాణలో రైతులకు అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్తును రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కన్నెర్ర చేశారు. తెలంగాణ రైతాంగం పై ఎందుకంత అక్కసు వెళ్ళగకుతున్నారని, ఎందుకు కక్ష కట్టారని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత ట్విట్టర్లో ట్వీట్ చేశారు. రైతులకు ఉచితంగా 24 గంటల పాటు నిరంతర విద్యుత్తును సరఫరా చేస్తే కాంగ్రెస్ కి వచ్చిన సమస్య ఏమిటని ప్రశ్నించారు. "రాహుల్ గాంధీ గారు.... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్తు అందించలేక పోతున్నారన్న కారణంతో తెలంగాణ రైతాంగాన్ని కూడా మీరు ఇబ్బందులపాలు చేయాలనుకుంటున్నారా ??" అని అడిగారు. బీఆర్ఎస్ పార్టీ రైతుల ప్రయోజనాలను కాపాడుతుందని, ప్రతి రైతుకు తాము అండగా నిలబడుతామని కవిత స్పష్టం చేశారు.

## టిడిపి శ్రేణులు భారీ విజయోత్సవ ర్యాలీ

**టెక్కలి**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగలం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లా నందిగంలో టిడిపి శ్రేణులు భారీ విజయోత్సవ ర్యాలీనిర్వహించారు .ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని నందిగామ నుండి పెంటూరు వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎర్రం నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం భారీగా తరలివచ్చిన తిరుగుతమ్ముళ నినాదాలు నడుమ జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా విరుచుపడ్డారు రాష్ట్రం బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. వర్షం ప్రారంభమైనప్పటికీ చెక్కుచెదరని అభిమానంతో తెలుగు తమ్ముళ్లు నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాస్ నాయుడు తో పాటు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కృష్ణా నదిపై తీగల వంతెనను అడ్డుకొని తీరుతాం

**కర్ణాటకలో ఆస్తులు కాపాడుకోవడానికే అక్కడి అక్రమ ప్రాజెక్టులపై సీమ నేతలు మాట్లాడడం లేదు.**

**రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**కర్నూలు జూలై 12**




కర్నూలు జిల్లాలోని సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రాణాలు అడ్డుపెట్టి అయినా సరే అడ్డుకొని తీరుతామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కృష్ణానదిపై సిద్దేశ్వరం వద్ద తీగల వంతల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కి వ్యతిరేకంగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని రోడ్లు భవనాల శాఖ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా నదిపై సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టాలని ఎంతోకాలంగా తాము ఆందోళన చేస్తున్నామని వివరించారు. సిద్దేశ్వరమ్ వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపడితే ఇటు రాయలసీమతో పాటు అటు తెలంగాణ ప్రాంతానికి సాగునీరు అందుతుందని,ఇరు ప్రాంతాలకు ఉపయోగ కరంగా ఉంటుందని వివరించారు. దీంతోపాటు శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టుకు నీరు అందించే అవకాశం ఉందని వివరించారు. సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టాలని రాయలసీమ వాసులు డిమాండ్ చేస్తుంటే అందుకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం అక్కడ తీగల వంతాన నిర్మాణానికి సానుకూలంగా వ్యవహరించడం సీమ ప్రాంతానికి అన్యాయం చేసినట్లేనని ఆయన ఖరాఖండిగా తేల్చి చెప్పారు. సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన నిర్మాణానికి 1500 కోట్ల రూపాయలు కేటాయిస్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పు పట్టారు. సిద్దేశ్వరం మద్ద తీగల వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళితే దాన్ని అడ్డుకునేందుకు ప్రాణాలు అడ్డుపెట్టిన పోరాడుతామని స్పష్టం చేశారు. సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన నిర్మాణాన్ని ఎలా చేస్తారో తాము కూడా చూస్తామని హెచ్చరించారు. తీగల వంతెన నిర్మాణానికి వ్యతిరేకంగా తాము పోరాడుతామని, ఈ క్రమంలో తమపై కాల్పులు జరిపిన వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని చెప్పారు. కర్ణాటకలో ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి అక్కడ అక్రమ ప్రాజెక్టు విషయంలో ఈ ప్రాంత నేతలు నోరు మెదపడం లేదని ఆయన విమర్శించారు. కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే సీమ ఎడారిగా మారిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల వల్ల సీమ ప్రాంతం జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ తాము ఎన్నిసార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ఇక్కడి నేతల్లో చలనం లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని వివరించారు.



రాయలసీమ ప్రాంత ప్రయోజనాల కంటే వారి స్వార్థ ప్రయోజనాలే ముఖ్యంగా భావిస్తున్నారని వివరించారు.

అప్పర్ బద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని తమ వ్యతిరేకిస్తున్నామని, దీనికి తోడు మాన్వి ప్రాజెక్టును కూడా నిర్మిస్తామని కర్ణాటక ప్రభుత్వం చెబుతుందని బైరెడ్డి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం వల్లే కర్ణాటక ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు ప్రాజెక్టు నిర్మాణానికి తె రతిస్తుందని వివరించారు. కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన అక్రమ ప్రాజెక్టులపై,కృష్ణా నది పై తీగల వంతెన నిర్మాణం పై ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి, తెలంగాణ సీఎం కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కర్ణాటకలో జరుగుతున్న అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన నిర్మాణానికి వ్యతిరేకంగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసి ఉద్యమం ఉధృతం చేస్తామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఫ్రీ కరెంట్ పై కాంగ్రెస్ క్లారిటీ

**హైదరాబాద్, జులై 12 :**

ఇటీవల రైతులకు ఉచిత విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల వ్యతిరేక వైఖరి చూపిస్తోందంటూ మండిపడుతున్నారు. అయితే ఈ వివాదంపై తాజాగా తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే స్పందిచారు. రేవంత్ రెడ్డి కరెంట్ విషయంలో మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు బీఆర్ఎస్ కంటే ఎక్కువగానే మేలు చేస్తామని స్పష్టం చేశారు.రైతులకు మరిన్ని ప్రయోజనాలు కలిగేలా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. అలాగే తమ డిక్లరేషన్‌లో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ కాళ్ల కింద నేల కదులుతోంది కాబట్టే కాంగ్రెస్‌పై వాళు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ

# ఆగస్టు 18న మిస్టర్ ప్రెగ్నెంట్ విడుదల

‘బిగ్ బాస్’ ఫేమ్ యంగ్ హీరో సయ్యద్ సోహైల్ రియాన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ‘మిస్టర్ ప్రెగ్నెంట్’. రూపా కొడవాయుర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైక్ మూవీస్ బ్యానర్‌లో అన్నపరెడ్డి అప్పిరెడ్డి, రవిరెడ్డి సజ్జల నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ‘మిస్టర్ ప్రెగ్నెంట్’ మూవీ ఆగస్టు 18న విడుదలకు సిద్ధమవుతోంది.హీరో సోహైల్ ‘మిస్టర్ ప్రెగ్నెంట్’ చిత్రంలో ప్రెగ్నెంట్‌గా కనిపించనున్నాడు. తెలుగు తెరపై ఇదొక కొత్త తరహా ప్రయత్నంగా చెప్పుకోవచ్చు. సినిమా ఔట్ పుట్ విషయంలో చిత్రబృందం సంతృప్తిగా ఉన్నారు. రిలీజ్ కు కూడా ఆగస్టు 18 మంచి డేట్ గా భావిస్తున్నారు. వైవిధ్యమైన సినిమాలకు ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో ‘మిస్టర్ ప్రెగ్నెంట్’ సక్సెస్ సాధిస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.నటీనటులు : సయ్యద్ సొహైల్ రియాన్, రూపా కొడువయుర్, సుహాసినీ మణిరత్నం, రాజా రవీంద్ర, బ్రహ్మాజీ, అలీ, హర్ష తదితరులు



# ఖుషి’ నుంచి ‘ఆరాధ్య’ పాట విడుదల

డాషింగ్ హీరో ది విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న చిత్రం ఖుషి. ఇప్పటికే ఈ సినిమా మీద మంచి హైప్ ఏర్పడింది. ఫస్ట్ సింగిల్ నా రోజా నువ్వే అంటూ ప్రేమికులందరినీ కట్టిపడేశారు మేకర్లు. ఇప్పుడు ఈ చిత్రం నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. ఆరాధ్య అంటూ సాగే ఈ పాట ఇప్పుడు ప్రేమికుల గీతంగా నిలిచిపోయేలా ఉంది.

ఆరాధ్య అంటూ సాగే ఈ పాటను శివ నిర్వాణ తెలుగులో రాయగా.. తమిళంలో మదన్ కార్కీ సాహిత్యాన్ని అందించాడు. తెలుగు, తమిళంలో సిధ్ శ్రీరామ్, చిన్మయి ఆలపించారు. హిషామ్ అబ్దుల్ వాహబ్ అందించిన బాణీ శ్రోతలకు వినసొంపుగా ఉంది. ఈ పాటలో సమంత, విజయ్ కెమిస్ట్రీ మరింతగా హైలెట్ అవుతోంది. మరీ ముఖ్యంగా ఈ పాటలో శివ నిర్వాణ కొరియోగ్రఫీ అందరినీ ఆకట్టుకుంటుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రతీ అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉంది. ఇప్పుడు ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ అంతా ఫిదా కానున్నారు. ఇప్పటికే ‘నా రోజా నువ్వే’ అనే పాట యూట్యూబ్‌లో వంద మిలియన్లకు చేరువలో ఉంది. ఇప్పుడు ఈ సెకండ్ సింగిల్ ‘ఆరాధ్య’తో మరో సారి ‘ఖుషి’ సినిమా ట్రెండ్ అవ్వడం ఖాయం. చార్ట్ బస్టర్ లిస్ట్‌లో ఆరాధ్య పాట కూడా చేరనుంది. సెప్టెంబర్ 1న ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ్, మళయాల, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయబోతోన్నారు



# డబుల్ ఇస్మార్ట్’ రెగ్యులర్ షూటింగ్




ఉస్తాద్ రామ్ పోతినేని, సెన్సేషనల్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ ల క్రేజీ ప్రాజెక్ట్ ‘డబుల్ ఇస్మార్ట్’ లో తన పాత్ర కోసం రామ్ మేకోవర్ అందరినీ ఆశ్చర్యపరిచింది. తన ట్రాన్స్ ఫర్మేషన్ చూపించే వీడియోలో సూపర్ స్మార్ట్ గా కనిపించారు రామ్. పూరీ కనెక్ట్స్ బ్యానర్ పై పూరీ జగన్నాధ్, ఛార్మి కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విషు రెడ్డి సీఈవో.

ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈరోజు ముంబైలో ప్రారంభమైంది. భారీ సెట్ లో రామ్, ఫైటర్స్‌పై భారీ సీక్వెన్స్ తో టీమ్ ప్రొడక్షన్ పనులను ప్రారంభించింది. ‘ఇద్దరమ్మాయిలతో’ చిత్రం నుంచి పూరీ జగన్నాధ్ తో అసోసియేట్ అవుతున్న స్టంట్ డైరెక్టర్ కేచ ఈ సీక్వెన్స్ కి కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ జియాని జియానెల్లి పనిచేస్తున్నారు.

వర్కింగ్ స్టిల్‌లో రామ్, చేతిలో ఫైర్ వర్క్స్ పట్టుకుని ట్రక్కులో కూర్చొని కనిపించారు. పూరి, కేచ, జియానీలు కూడా చిరునవ్వుతో కనిపిస్తున్నారు.డబుల్ ఇస్మార్ట్ సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో హై బడ్జెట్‌తో రూపొందుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేస్తారు మేకర్స్.డబుల్ ఇస్మార్ట్ పాన్ ఇండియా విడుదల కానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో మార్చి 8, 2024న మహా శివరాత్రికి విడుదలౌతుంది.

తారాగణం: రామ్ పోతినేని

# ‘నడికర్ తిలకం” షూటింగ్ ప్రారంభం

స్టార్ హీరోలతో అనేక బ్లాక్‌బస్టర్‌లను అందించిన టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మలయాళంలో అడుగుపెడుతోంది. మిన్నల్ మురళి, తల్లుమల, 2018 చిత్రాలతో వరుస విజయాలు సాధించిన మలయాళ స్టార్ టోవినో థామస్‌తో “నడికర్ తిలకం” అనే భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించనుంది. సంచలన విజయం సాధించిన డ్రైవింగ్ లైసెన్స్‌ని రూపొందించిన లాల్ జూనియర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తమ మొదటి మలయాళ చిత్రాన్ని గాడ్‌స్పీడ్‌తో కలిసి నిర్మించనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్, అల్లన్ ఆంటోని, అనూప్ వేణుగోపాల్ ఈ చిత్రానికి నిర్మాతలు.””నడికర్ తిలకం” ముహూర్తం వేడుక ఈరోజు ఘనంగా జరిగింది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా ఈరోజు కొచ్చిలో ప్రారంభం కానుంది. ఈ సినిమాని 120 రోజుల పాటు వివిధ లొకేషన్లలో చిత్రీకరించనున్నారు. టోవినో థామస్ ఈ చిత్రంలో అనేక సవాళ్ళతో కూడిన సూపర్ స్టార్ డేవిడ్ పడిక్కల్ పాత్రను పోషిస్తున్నారు. సౌబిన్ షాహిర్ బాల పాత్రలో కనిపించనుండగా, భావన కథానాయిక.



# ఘోస్ట్’ నుండి బ్లాస్టింగ్ ‘బిగ్ డాడీ’ టీజర్




కరుణడ చక్రవర్తి డా శివరాజ్ కుమార్ తన తాజా చిత్రం, హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ ఘోస్ట్ తో ప్యాన్ ఇండియా బరిలో దిగనున్నారు. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఘోస్ట్ చిత్రానికి దర్శకుడు. ప్రముఖ రాజకీయనాయకుడు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఘోస్ట్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రతి ప్రచార చిత్రం అంచనాలు పెంచే విధంగానే ఉండటం సినిమా ఏ స్థాయిలో తెరకెక్కిందో తెలియజేస్తోంది. మేకర్స్ ఘోస్ట్ నుండి బిగ్ డాడీ టీజర్ ను డా. శివరాజ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని జూలై 12 న విడుదల చేశారు. టీజర్ ఒక పాడుబడిన బిల్డింగ్ ను ఆయుధాలు ధరించిన కొందరు వ్యక్తులు చుట్టుముట్టడంతో తో మొదలవుతుంది. వారికి ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చేవారు ఆ బిల్డింగ్ లో ఉన్నతను ప్రాణాలతో కావాలని, అతనితో చాలా జాగ్రత్త గా ఉండాలని హెచ్చరికలు చేస్తుంటాడు. శివరాజ్ కుమార్ బిల్డింగ్ లో కూర్చుని పాని పూరి స్టైల్ లో ఆల్కహాల్ పూరి తింటూ వీరి కోసం ఎదురు చూస్తుంటాడు. ఆయుధాలతో చుట్టు ముట్టి కదిలితే కాల్చేస్తాం అని వార్నింగ్ ఇవ్వగానే, శివరాజ్ కుమార్ తన చేతిలోని మందు గ్లాస్ వెనుకనున్న కవర్ మీద వేసి సిగరెట్ ను విసిరేస్తాడు. వెంటనే మరో సిగరెట్ వెలిగించే లోగా వెనకనున్న కవర్ కాలిపోయి బిగ్ డాడీ రివీల్ అవుతుంది. అది ఒక భారీ యుద్ధ టాంకర్. అది చూశాక శివరాజ్ కుమార్ ను పట్టుకోడానికి వచ్చిన వారికి నోట మాట రాదు. చివరగా, “ మీరు గన్ను తో ఎంత మందిని భయపెట్టారో అంతకంటే ఎక్కువ మందిని నేను నా కళ్ళతో భయపెట్టాను. దే కాల్ మీ ఓ జీ... ఒరిజినల్ గ్యాంగ్ స్టర్” అనే పవర్ఫుల్ డైలాగ్ తో ముగుస్తుంది.

# కన్నడ సూపర్ స్టార్ డా. శివరాజ్ కుమార్ కాన్సెప్ట్ పోస్టర్



కన్నడ సూపర్ స్టార్ డా. శివరాజ్ కుమార్ అలియాస్ శివన్న తెలుగు నిర్మాతతో ఓ కొత్త చిత్రానికి సైన్ చేశారు. శివన్న పుట్టినరోజున సందర్భంగా కాన్సెప్ట్ పోస్టర్ ద్వారా ఈ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. ఎస్‌సిఎఫ్‌సి (సుధీర్ చంద్ర ఫిల్మ్ కంపెనీ) తొలి కన్నడ చిత్రంగా నిర్మాణం కానున్న ఈ చిత్రానికి గతంలో విక్రమ్ ప్రభుతో ‘పాయుమ్ ఒలి నీ యెన’క్కు అనే తమిళ చిత్రాన్ని రూపొందించిన కార్తీక్ అద్వైత్ దర్శకత్వం వహించనున్నారు.

భారీ బడ్జెట్, అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందనుంది. విక్రమ్ వేద, కైతి (తెలుగులో ఖైదీ) ఫేమ్ సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు. డా. శివరాజ్ కుమార్ క్యారెక్టర్ కాన్సెప్ట్ పోస్టర్ చూస్తుంటే ఇది హై-ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ గా వుండబోతుందని సూచిస్తోంది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో శివన్నస్పోర్టింగ్ షేడ్స్ ధరించి టెర్రిఫిక్ గా కనిపించారు. “ఔతిణష్ట్రబి ష్ట్రజీబ టజీశ్రీశ్రీవని శ్రీవబి బిష్ట్రవ ’ అని పోస్టర్ పై రాయడం క్యూరియాసిటీని పెంచుతోంది.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950